గ్రేటర్ దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 15, ఫిబ్రవరి 2024




## ఎన్నికల ప్రక్రియలో ఈవిఎం మొదటిదశ పరిశీలన అత్యంత ప్రధానం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల




2 లో..

# గుడ్ల నాణ్యతలో లోపం ఉంటే చర్యలు తీసుకుంటాం

- అంగన్వాడీ కేంద్రాల్లో జిల్లా సంక్షేమాధికారిణి వేల్పుల విజేత

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - గుడిపాడు అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం జిల్లా సంక్షేమాధికారిణి వేల్పుల విజేత ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని స్టాక్‌ని తనిఖీ చేశారు. పిల్లల హాజరు, గర్భిణులు, బాలింతల హాజరు నమోదు మొదలగు వివరాలు పరిశీలించారు. దానిని స్టాక్ రిజిస్టర్‌తో సరి పోల్చుకున్నారు. కేంద్రాలకు ఎన్ని గుడ్లు వేస్తే అన్నింటికే సంతకం చేయాలని, తక్కువ వేసుకుని ఎక్కువకు సంతకం చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పిల్లల పోషణకు ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని, గుడ్ల నాణ్యతలో లోపం ఉంటే తిరస్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎవర్కైనా బెదిరింపులకు పాల్పడితే తక్షణమే తన దృష్టి కి తీసుకు రావాలని సూచించారు.



2 లో..

## టాటా మ్యాజిక్... ద్విచక్ర వాహనం ఢీ

- మేడారం వెళుతుండగా ప్రమాదం



2 లో..

## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న లారీలు పట్టివేత



2 లో..

## నేడు సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకోనున్న 61 మంది

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

## రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జనవరి 15వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసు అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. ఈ నెల రోజుల పాటు ఏర్పాటు చేసిన వాహన తనిఖీలలో రోడ్డు భద్రతా నియమాలను పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేయడం,జరిమానాలు విధించడం,వాహనాలను సీజ్ చేయడం లాంటి చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 1355 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించిన వ్యక్తులకు సంబంధించిన 2922 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సీజ్ చేయబడిన వాహనాలలో కొన్నింటికి జరిమానా విధించి తిరిగి యజమానులకు అప్పగించడం జరిగిందన్నారు.




2 లో..

# ఎన్నికల ప్రక్రియలో ఈవిఎం మొదటిదశ పరిశీలన అత్యంత ప్రధానం



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఎన్నికల ప్రక్రియలో ఈవిఎం మొదటి దశ పరిశీలన అత్యంత ప్రధానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయంలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అలాగే వివిఫ్యాట్ మొదటిదశ పరిశీలన, ఈవిఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాకు ఎన్నికల సంగం కేటాయించిన 1588 బ్యాలెట్ యూనిట్లు, 1424 కంట్రోల్ యూనిట్లు అలాగే 1683 వివి పాట్లు మొదటి దశ పరిశీలన చేపట్టినట్లు చెప్పారు. గురువారం వరకు పరిశీలన ప్రక్రియ మొత్తం పూర్తి అవుతుందని చెప్పారు. మొదటి దశ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం ఈవిఎం, కంట్రోల్ యూనిట్లు, వివి పాట్లు ఈవిఎం గోదాములో భద్రపరచనున్నట్లు చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో బాగంగా ఈవిఎం పరిశీలన కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. జరుగుతున్నట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలనలో ఈసిఐఎల్‌కు చెందిన సాంకేతిక నిపుణుల బృందం పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. సిసిటివి పర్యవేక్షణలో మొదటి దశ పక్రియ జరుగుతున్నట్లు చెప్పారు. అనంతరం ఈవిఎం గోదామును పరిశీలించారు. గోదాముకు జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ రంగాప్రసాద్, సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ల నాణ్యతలో లోపం ఉంటే చర్యలు తీసుకుంటాం.



సంబంధిత సిడిపివోలు, సూపర్ వైజర్లు కేంద్రాలను విస్తృత తనిఖీలు చేయాలని ఆదేశించారు. సరుకుల పంపిణీలో నాణ్యతా ప్రమాణాలు లేకుంటే కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ చేయడానికి సిఫారసు చేస్తామన్నారు. జిల్లాలో అంగన్వాడి కేంద్రాలకు గుడ్లు, పాలు తదితర పౌష్టికాహారం సరఫరా చేసే సంస్థలు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సకాలంలో సరఫరా చేయాలని పేర్కొన్నారు. నాణ్యత లేని ఆహార వస్తువులను సరఫరా చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని, వారి సంస్థను బ్లాక్ లిస్ట్ చేసేందుకు మహిళా శిశు సంక్షేమశాఖ సంచాలకులకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు.

# నేడు సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకోనున్న 61 మంది

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** – బీసీ, ఎస్సీ, గిరిజన సంక్షేమ, మైనార్టీ శాఖల్లో జూనియర్ లెక్చరర్లు, పిజిటిలు, లైబ్రరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపికైన 61 మంది అభ్యర్థులకు 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేయనున్నందున హైదరాబాద్ తీసుకెళ్ళుటకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబర్ లో ఎంపికైన జూనియర్ లెక్చరర్లు, పిజిటిలు, లైబ్రేరియన్లు, పిడిలను హైదరాబాద్ తీసుకెళ్లే అంశంపై బీసీ, ఎస్సి, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల్లో జూనియర్ లెక్చరర్లు, పిజిటీలు, లైబ్రరేయన్లు, పీడీలుగా ఎంపికైన అభ్యర్థులు ఉద్యోగ నియాక మంత్రాలను ముఖ్యమంత్రి అందచేయనున్నందున హైదరాబాద్ తీసుకెళ్లాల్సి ఉన్నట్లు చెప్పారు. అభ్యర్థులు తిరిగి క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. బీసీ సంక్షేమశాఖలో 34 మంది, ఎస్సీ సంక్షేమశాఖలో 11 మంది, గిరిజన సంక్షేమశాఖలో 12 మంది, మైనారిటీ సంక్షేమశాఖలో 4గురికి గురువారం నియామక ఉత్తర్వులు అందచేయనున్నట్లు చెప్పారు. మొత్తం 61 మందిని హైదరాబాద్ తీసుకెళ్లేందుకు కొత్తగూడెం నుండి రెండు ఉచిత బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి బస్సుకు ఇద్దరు లైజన్ అధికారులను ఏర్పాటు చేయాలని చెప్పారు. హైదరాబాద్ వెళ్లే అభ్యర్థుల సమాచారం పోర్టల్ లో నమోదు చేయాలని చెప్పారు. ఉదయం 5.30 గంటలకు కొత్తగూడెం నుంచి రెండు బస్సులు బయలుదేరి, నిర్దేశించిన సమయంలోగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియానికి చేరుకోవాలని ఆమె సూచించారు. ఇందుకొరకు ఆయా శాఖల అధికారులు నియామకపు ఉత్తర్వులు అందుకోనున్న అభ్యర్థులకు ముందస్తుగా సమాచారం అందించి సమాయత్తం చేయాలని చెప్పారు. దూరపు ప్రాంతాలల్లో ఉన్న అభ్యర్థులు ముందుగానే కొత్తగూడెం చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, బిసి గురుకుల జిల్లా కన్వీనర్ బ్యూల రాణి, ఎస్సి రీజనల్ కో ఆర్డినేటర్ ప్రత్యూష, ఎస్సి అభివృద్ధి అధికారి అనసూయ, పాల్గొన్నారు.

## టాటా మ్యాజిక్... ద్విచక్ర వాహనం ఢీ

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–పినపాక మండలం గోపాలరావుపేట గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం సాయంత్రం గోపాలరావు పేట గ్రామం వద్ద ద్విచక్ర వాహనం టాటా మ్యాజిక్ ఢీకొన్నాయి. తూరుబాక గ్రామం నుండి మేడారం వెళుతున్న మ్యాజిక్, కరకగూడెం నుండి మణుగూరు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులకు, మ్యాజిక్ లో ఒక బాబుకు ముగ్గురుకు గాయాలు అయ్యాయి. ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టాటా మ్యాజిక్ పక్కనే ఉన్న ఇంటిని సైతం ఢీ కొన్నది. ఇంటి ముందు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే గమనించిన స్థానికులు గాయపడిన వారిని 108 సహాయంతో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మణుగూరు 100 పడకల ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదంపై విచారణ చేపట్టారు. రోడ్డు కొలతలో కంచెలు నిర్మించడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లుగా పలువురు మాట్లాడుకుంటున్నారు. స్థానిక ఎంపీఓ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుకుంటున్నారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ప్రతి సంవత్సరం ప్రమాదాలు జరిగేవని ఎంపీఓ చొరవతో అక్కడ సైతం చాలా వరకు ప్రమాదాలు తగ్గాయని గోపాలరావు పేట గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మొత్తం 40,915 ఈ–చలాన్ కేసులలో 80,78,385/- రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ నెల రోజులపాటు మొత్తం 80 అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై వారి అమూల్యమైన ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారానే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కావునా జిల్లా వ్యాప్తంగా నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## న్యాయమైన హక్కులకై పోరాడుతున్న రైతులపై బాష్పవాయు ప్రయోగం

**– యావత్ దేశం ఖండించాలని ఎస్‌కెఎం పిలుపు**



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఢిల్లీ శంబూ సరిహద్దులో కనీస మద్దతు ధరల చట్టం చేయాలని పోరాడుతున్న రైతుల పై మిలటరీని పెట్టి టియర్ గ్యాస్ ప్రయోగించడాన్ని యావత్తు దేశం ఖండించాలని, ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్లు బానోత్ ఊక్ల, రేపాకుల శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. బుధవారం టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎస్ కేఎం ఆద్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు .దుర్మార్గపు చర్యలు విడనాడి మోదీ ప్రభుత్వం తక్షణమే రైతులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. రైతులు ఛలో ఢిల్లీ కి ముందు 15 రోజుల క్రితమే మోదీకి లేఖ రాశారని ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి భరోసా రాలేదని అన్నారు.దేశం కోసం కష్టనష్టాలను భరించి రైతులు పంటలు పండించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారు న్నారు. కోవిడ్ లాంటి సంక్షోభం వచ్చిన ప్రాణాలను తెగించి రైతులు పంటలు పండించి దేశంలో అందరికీ అన్నం పెట్టారు. అలాంటి రైతులు పంటలు పండిస్తేనే మోదీ దేశాలు తిరిగి అన్నం గురించి గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. శంభూ బోర్డర్లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై మిలటరీ, టియర్ గ్యాస్ ప్రయోగించారని ,రైతులు ఢిల్లీ చేరకుండా రోడ్లపై మేకులు, బారికేడ్లు, తీగలు ఏర్పాటు చేసి దుర్మార్గపు చర్యలు పాల్పడుతున్నారని వారు దుయ్యబట్టారు. కార్మికులు, యావత్తు దేశం అంతటా ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత బంద్ జయప్రదం చేయాలని ఈ రైతులపై దాడులకు నిరసనగా ఈ నెల 16న జరిగే ఆందోళనలుతో మోదీ ప్రభుత్వం రైతులతో చర్చలు వారి 15 రకాల డిమాండ్లను పరిష్కారం చేసి, రైతాంగ సమస్యలను పరిష్కారం చేసేలా ప్రజలు పాల్గొన్నాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేఎం మండల నాయకులు ధర్మపురి వీరబ్రహ్మాచారి, కల్తీ వెంకటేశ్వర్లు, ఈసం నర్సింహారావు, గుగులోత్ రాంచందర్, జర్పుల సుందర్, ఎర్రయ్య, దశరథ్, తదితరులు పాల్గొన్నా

## యువత మత్తుకి బానిస కావద్దు తహశీల్దార్ స్వర్ణ



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – యువత మత్తు, గంజాయి లాంటి వాటికి బానిసలు కావద్దని సమాజానికి ఆదర్శంగా నిలవాలని తహశీల్దార్ స్వర్ణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నపారిశుధ్య స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమంలో భాగం గామొండికుంట క్రీడా ప్రాంగణంలో యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కమటం నరేష్, మల్లెలమడుగు ఎంపిటిసి బేతం రామకృష్ణ, సెక్రటరీ ప్రవీణ్, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న లారీలు పట్టివేత

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – ఆంధ్ర ప్రాంతం నుంచి తెలంగాణ భద్రాచలం మీదుగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 15 లారీలను మంగళవారం రాత్రి మైనింగ్ పోలీస్ అధికారులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... ఆంధ్రా ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా హైదరాబాద్ ఖమ్మం తదితర పట్టణాలకు ప్రతిరోజు ఇసుకను రవాణా చేస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్ర ప్రాంతంలోని ఇసుక ర్యాంపు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా వస్తున్న లారీలను నిలిపి అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పట్టుకున్న లారీలను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# చాతకొండ 6వ బెటాలియన్ పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు







**– పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – 6వ బెటాలియన్ చాతకొండ నందు నూతనంగా నిర్మితమైన 05 కిలోమీటర్ల ట్రాక్, చిల్డ్రన్ పార్క్, 03 బరాక్స్‌ను టిఎస్ఎస్‌పి బెటాలియన్స్ అడిషనల్ డీజిపి స్వాతి లక్రా వర్చ్యువల్ గా ప్రారంభించారు.కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి, అదనపు కమాండెంట్ అంజయ్య ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ బెటాలియన్ సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బెటాలియన్ అధికారులతో పాటు అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన 05 కిలోమీటర్ల ట్రాక్, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ ను, అక్కడ అధికారులు, సిబ్బంది కోసం నిర్మించిన వసతి గదులను పరిదిలీంచారు. అనంతరం జిల్లా ఎస్పీ,బెటాలియన్ కమాండెంట్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో పోలీసులు నిరంతరం విధుల్లో ఉంటారని అన్నారు. వారి సంక్షేమం, ఆరోగ్యం కోసం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరుకావడం చాలా ఆనందంగా ఉందని తెలియజేసారు.జిల్లా పోలీస్ శాఖ తరపు నుండి బెటాలియన్ కు ఎలాంటి అవసరాలు ఉన్న మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఏఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ కార్యాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన మహాలక్ష్మి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – అన్నపురెడ్డిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కావూరి మహాలక్ష్మి బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఆమె పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అన్నపురెడ్డిపల్లి ఎంపీడీవో గా వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డి అన్నపూర్ణ ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలానికి వెళ్లారు. నూతన బాధ్యతలు చేపట్టిన మహాలక్ష్మి కు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆమెను పలువురు రాజకీయ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# అటవీ జంతువులను వేటాడితే చట్ట ప్రకారం కేసులు తప్పవు

**– ఆదివాసి గ్రామాలలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసిన ఎఫ్ఆర్ఓ తేజస్విని**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – విద్యుత్ తీగలతో అడవి జంతువులను వేటాడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని హెచ్చరించారు. బుధవారంమండలపరిధిలో గల వలస ఆదివాసి గ్రామాలలో అటవీశాఖ అధికారులతో కలిసి ఆమె అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుత్ తీగలతో జంతవులును వేటాడిన వారికి పడే శిక్షలను వివరించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు విద్యుత్ తీగలను అమర్చి జంతువులను వేటడుతున్నారని అది తీవ్రమైన నేరమన్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం–1972 ప్రకారం మూగజీవాలను వేటాడటం నేరమని, విచారణలో నేరం రుజువైతే జరిమానాతో పాటు జైలు శిక్షసైతం ఉంటోందన్నారు. సెర్చ్ లైట్లు ఉన్న, వేటాడే వస్తువులు ఉన్న అందజేయాలని కోరారు.అటవీ జంతువులను వేటాడే వారి సమాచారం తెలిస్తే అందజేయాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ అరుణ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బియస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టు అప్రజా స్వామికం

**– రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణ**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– బహుజన్ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును నిరసిస్తూ మండలంలోని సారపాక ప్రధాన రహదారిపై బిఎస్పీ నాయకులు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే వి రమణ మాట్లాడుతూ మంగళవారం అర్ధరాత్రి సమయంలో చేవెళ్ల నియోజకవర్గం శంకరపల్లి మండలంలోని జన్వాడ గ్రామంలో ఆర్ఎస్ఎస్ ,బిజెపి గుండాలు చర్చిని కూలగొట్టి క్రిస్టియన్ మైనారిటీ దళితులపై దాడి చేశారని గుర్తు చేస్తూ ఆర్ఎస్ఎస్ , బిజెపి గుండాల దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న బియస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పోలీసులు అక్రమంగా నిర్బంధించి అరెస్టు చేయడం కాంగ్రెస్ ద్వంధ వైఖరికి నిదర్శనమని దుయ్యబట్టారు. మత స్వేచ్ఛ కలిగిన సెక్యులర్ దేశంలో క్రిస్టియన్ మైనార్టీ చర్చిలను కూలగొట్టడం మైనార్టీలు, దళితులపైన ఆర్ఎస్ఎస్ , బిజెపి గుండాలు దాడి చేస్తే ఇప్పటివరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అప్రజాస్వామిక విధానాలనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడ అవలంబిస్తుందని ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హితవు పలికారు .తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని లేని పక్షంలో బాధితుల పక్షాన న్యాయం జరిగేంత వరకు క్షేత్రస్థాయిలో నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారులు గాడిద దామోదర్, సీనియర్ నాయకులు ఇల్లందుల శేషు , నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాయం సింగరాజు, నారపోగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయమైన హక్కులకై పోరాడుతున్న రైతులపై బాష్పవాయు ప్రయోగం



**– యావత్ దేశం ఖండించాలని ఎస్‌కెఎం పిలుపు**

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఢిల్లీ శంబూ సరిహద్దులో కనీస మద్దతు ధరల చట్టం చేయాలని పోరాడుతున్న రైతుల పై మిలటరీని పెట్టి టియర్ గ్యాస్ ప్రయోగించడాన్ని యావత్తు దేశం ఖండించాలని, ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్లు బానోత్ ఊక్ల, రేపాకుల శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. బుధవారం టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎస్ కేఎం ఆద్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు .దుర్మార్గపు చర్యలు విడనాడి మోదీ ప్రభుత్వం తక్షణమే రైతులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. రైతులు ఛలో ఢిల్లీ కి ముందు 15 రోజుల క్రితమే మోదీకి లేఖ రాశారని ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి భరోసా రాలేదని అన్నారు.దేశం కోసం కష్టనష్టాలను భరించి రైతులు పంటలు పండించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారు న్నారు. కోవిడ్ లాంటి సంక్షోభం వచ్చిన ప్రాణాలను తెగించి రైతులు పంటలు పండించి దేశంలో అందరికీ అన్నం పెట్టారు. అలాంటి రైతులు పంటలు పండిస్తేనే మోదీ దేశాలు తిరిగి అన్నం గురించి గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. శంభూ బోర్డర్లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై మిలటరీ, టియర్ గ్యాస్ ప్రయోగించారని ,రైతులు ఢిల్లీ చేరకుండా రోడ్లపై మేకులు, బారికేడ్లు, తీగలు ఏర్పాటు చేసి దుర్మార్గపు చర్యలు పాల్పడుతున్నారని వారు దుయ్యబట్టారు. కార్మికులు, యావత్తు దేశం అంతటా ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత బంద్ జయప్రదం చేయాలని ఈ రైతులపై దాడులకు నిరసనగా ఈ నెల 16న జరిగే ఆందోళనలుతో మోదీ ప్రభుత్వం రైతులతో చర్చలు వారి 15 రకాల డిమాండ్లను పరిష్కారం చేసి, రైతాంగ సమస్యలను పరిష్కారం చేసేలా ప్రజలు పాల్గొన్నాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేఎం మండల నాయకులు ధర్మపురి వీరబ్రహ్మాచారి, కల్తీ వెంకటేశ్వర్లు, ఈసం నర్సింహారావు, గుగులోత్ రాంచందర్, జర్పుల సుందర్, ఎర్రయ్య, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నూతన ఎంపీడీఓగా రామకృష్ణ



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – పినపాక మండల అభివృద్ధి అధికారిగా బుధవారం రాఘవరపు రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీవో వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి, మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.ముందుగా ఎంపీడీఓ ఎంపీపీ గుమ్మడి గాంధీని కలిశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ప్రజలకు శక్తి వంచన లేకుండా తన సేవలు అందచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకట రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కొండేరు రాము, మండల సెక్రటరీలు, తదితరులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీ రైతులపై కేంద్ర ప్రభుత్వ లాఠీచార్జిని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**– ఈ నెల 16న దేశవ్యాప్త గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి**
**– ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం వారి హక్కుల కోసం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై నరేంద్రమోడీ ప్రభుత్వం భాష్పవాయువును ప్రయోగిస్తూ కిరాతకంగా లాఠి చార్జి చేయడాన్ని అఖిలభారత రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తూ జిల్లా కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి మోత్కూరి మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన మీటింగ్ నుద్దేశించి అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్ జిల్లా సహాయ కార్యదర్శి కుంజా కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ రైతులపై లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మోడీ రైతు కార్మికుల పట్ల అనుసరిస్తున్న, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. మోడీ అనుసరిస్తున్న నియంత నిరంకుశ వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 16న సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కే యం), రైతు కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగ, కార్మిక, ప్రజా సమస్యలను ఏ ఒక్కటి కూడా పరిష్కరించలేదని విమర్శించారు. కార్పొరేట్లకు అనుగుణంగా తీసుకొచ్చిన కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరనను నిలిపివేయాలని,అధిక ధరలను నియంత్రించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా జరుగుతున్న రైతు, కార్మిక సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌లో ప్రజలు కార్మిక, కర్షకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈదునూరి సంజీవరావు, భూక్య కిషాన్, ఎండి.నాజర్‌పాషా, రాజేష్, సవాళ్ల ఆదినారాయణ, కత్తి కృష్ణ, వి.సంధ్య, డి.వీరమ్మ, కె.గంగ, బి.లక్ష్మి, వి.కళ్యాణి, సునీత, కే.వెంకటేశ్వర్లు, ఎస్.శ్రీను, ఎం.ముఖేష్, బి.రమేష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ ఎంపీడీవోగా కుడుముల విజయ భాస్కర రెడ్డి



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచ ఎంపీడీవోగా కుడుముల విజయభాస్కరరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గతంలో ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో విధులు నిర్వహించారు.

## దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఎస్‌-ఎస్‌ఓ రమణారెడ్డిని బదిలీ చేయాలి

–



**బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం ఏరియాలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణారెడ్డిని వెంటనే బదిలీ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి కాలరీస్ ప్రధాన కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ఉత్పత్తి విభాగంలో పనిచేసే అధికారులను నియమించరాదనే నిబంధనలు ఉన్నప్పటికి యూనిఫామ్ లేని అధికారులను నియమించడం సరైంది కాదన్నారు.ఏరియా సెక్యూరిటి అధికారిగా కొనసాగుతున్న రమణారెడ్డి కాలపరిమితి అయిపోయిన వెంటనే బదిలీ చేయకపోవడం వల్ల ఇష్టారీతిన వ్యవహరిస్తున్నరనే ఆరోపణలున్నాయన్నారు. ఇదే విషయమై సెక్యూరిటి జీఎం,ఏరియా జీఎం లకు లిఖితపూర్వకంగా పిర్యాదులు చేసిన నేటికీ చర్యలు తీసుకోకపోవడం లోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు. తక్షణమే సింగరేణి యాజమాన్యం స్పందించి సెక్యూరిటి అధికారిని బదిలీ చేయాలని లేనియెడల ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్, తాటిపాముల హరిక్రిష్ణ, సందెల సందీప్, జంగం జశ్వంత్, మాలోత్ పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుమార్తె వైద్యానికి చిన్ననాటి మిత్రుడు చేయూత



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వాపురం మండలం తురుముల గూడెం తండా గ్రామానికి చెందిన తేజావత్ శంకర్ కుమార్తె హారిని అనారోగ్యంతో బాధపడుతోంది. శంకర్ కుటుంబం నిరుపేద కుటుంబం కావడం కుమార్తె వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు పడుతూ దాతల సహకారం కోరుతున్నారు. తన చిన్ననాటి మిత్రుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆఫీసు ఐటీసెల్ నందు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్ తన మిత్రుల సహాయంతో రూ. 27,500 సేకరించి తన మిత్రుడి కుమార్తె వైద్య ఖర్చు నిమిత్తం శంకర్ కుటుంబానికి అందించడం జరిగింది.

## మొబైల్ టీమ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని అనంతోగు పంచాయతీలో గల తిర్లాపురం గ్రామంలో మొబైల్ టీం ప్రభుత్వ వైద్యులు కార్తీక్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేసారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో మహిళలు గర్భిణీలు బాలింతలు రైతులు ప్రజలు ఎండల తీవ్రతకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి తీవ్రత వలన వడదెబ్బ కు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నందున వైద్యుల సూచనలు పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. వేసవిలో చిన్నారి పిల్లలను ఉదయం 10 గంటల వరకు నుండి సాయంత్రం 5 గంటల వరకు బయటకు వెళ్ళనీయకూడదని, వ్యవసాయ కూలీలు రైతులు గ్రామీణ ఉపాధి కూలీలు ఎండల్లో అధికంగా పని చేయకూడదని వారు సూచించారు. గ్రామంలోని ఎవరైనా అనారోగ్యంగా ఉంటే మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సరిత,ఆశావర్కర్ కావేరి మహిళలు పాయం వీరమ్మ, ఈసం బుచ్చమ్మ,కుమారి, బాయమ్మ, భాగ్యలక్ష్మి ఉషారాణి ఆదమ్మ వెంకటలక్ష్మి సౌజన్య, పుసం లక్ష్మి, జోగా లక్ష్మి,పాయం యర్రమ్మ, పూసం రజిత,వజ్జ మమత, గ్రామస్తులు పాయం సూరయ్య, పూసం సూరయ్య,సమ్మయ్య, నాగేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రమౌళి



**శుభాకాంక్షలు తెలిపిన ఎంపీఓ సంఘం...**

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో ఇటీవల బదిలీలైన జిల్లా పంచాయతీ అధికారులు పెద్దపల్లి జిల్లా నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి పంచాయతీ అధికారిగా చంద్రమౌళి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీవోల సంఘం సభ్యులైన మన్నే శ్రీనివాసరావు గుంటి సత్యనారాయణ ఖాన్ నారాయణ, కుమార్ ఎంపీ ఓలు మర్యాదపూర్వకంగా డిపిఓ కు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిపిఓ మాట్లాడుతూ అందరూ ఎంపీవోలు మనమందరము కలిసికట్టుగా పనిచేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని పనులలో సమన్వయంతో పూర్తి చేసుకుని జిల్లాకి మంచి పేరు తీసుకొచ్చే విధంగా సమన్వయంతో స్వయంకృషితో కలిసికట్టుగా పని చేయాలని సూచించారు.

## ఢిల్లీలో జరుగుతున్న ఘటనలకు నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అఖిలపక్షం..



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) ఈనెల 16వ తేదీన భారత్ బంద్ గ్రామీణ బంధులో భాగంగా ఢిల్లీలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని ఖండిస్తూ జరుగుతున్న వరస ఘటనలకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవళంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బట్టు సురేష్, గోపాల్, ఎస్ కే రహీం, బోడకుంట బిక్షం, పాపారావు, బత్తిని సత్యం, ముత్తిలింగం, సుధాకర్, రేసు సురేందర్, సుభద్రమ్మ, బక్కయ్య, కోసం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన..

**– పూజల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– అభయాంజనేయ స్వామి అనుగ్రహంతో నియోజకవర్గం అంత పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆకాంక్షించారు. బుధవారం చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామంలో వేల్పుల మల్లేష్ అండ్ వారి సోదరుల ఆధ్వర్యంలో కన్నుల పండుగలా సాగిన నూతన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో డీసీఎంఎస్ కొత్వాల శ్రీనువాస్, డీసీఎంఎస్ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్, ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, అఖిల భారత యాదవ మహాసభ యువజన అధ్యక్షులు సిత్తారి సింహాద్రి యాదవ్, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, నాగరాజు యాదవ్, సాయి ముఖేష్, పెనుబల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



# వేసవి లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**





**ఖమ్మం,,(సూర్య బ్యూరో):**వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మునిసిపల్, నీటిపారుదల శాఖల అధికారులతో త్రాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్రాగునీటి సమస్యలు వచ్చే ప్రాంతాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. నాగార్జున సాగర్ పై సాగు, త్రాగునీటికి ఆధారపడి ఉన్నామని, నాగార్జున సాగర్ నుండి పాలేరుకు నీరు వస్తే సమస్యలు తీరుతాయని, ప్రస్తుతం కృష్ణా బేసిన్ లో నీరు లేదని, నీటి సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. నీటి కొరత దృష్టిలో పెట్టుకొని ఈసారి యాసంగికి క్రాప్ హాలిడే ప్రకటించినట్లు ఆయన తెలిపారు. త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని, జాగ్రత్తలు తీసుకోకుంటే ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు లేరని, అధికారులే గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా ఉండడంతో బాధ్యత చాలా ఉందని ఆయన తెలిపారు. వచ్చే 3 నెలలు అత్యంత కీలకమైనవని పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పూర్తి బాధ్యత ఈ రెండు శాఖలపై ఉందన్నారు. ఏఇ లు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో ఉండాలని, డిఇ లు సంబంధిత మండలంలో ఉండాలని ఆయన తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులు నిత్యం ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులతో టచ్ లో ఉండాలన్నారు. లష్కర్ లను నీటి వనరుల వద్ద ఉంచాలన్నారు. రొటీన్ నిర్వహణ పంచాయతీల నుండి చేపట్టి, త్రాగునీటి సరఫరా లైన్లు లేనిచోట, ఇతర పెద్ద పనులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మిషన్ భగీరథ కవర్ కానిచోట, పైప్ లైన్ వేయాలా, ఏ విధంగా సమస్య పరిష్కరించాలో ఆలోచన చేయాలన్నారు. నీటి సరఫరా కు సబంధించి, చిన్న చిన్న మరమ్మత్తులు 15వ గ్రాంట్ కమీషన్ తో పూర్తి చేయాలని ఆయన అన్నారు. నీటి సరఫరా ఇబ్బందులు ఉన్నచోట ఓపెన్ వెల్, బోర్లు లీజుకు తీసుకునే చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రగతిలో ఉన్న నీటి ట్యా%శీ%కుల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి, సమయానికి అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నీటి ట్యా%శీ%కుల క్లోరినేషన్ ప్రక్రియ చేయాలన్నారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలతో అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడివో లు, ఎంపిఓ లు, నీటిపారుదల, త్రాగునీటి సరఫరా శాఖల ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి ఎస్సై గా తోట నాగరాజు




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక ఎస్సై గా తోట నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నేలకొండపల్లి ఎస్సై గా పని చేసిన బీ.సతీష్ ను ఖమ్మం త్రీటౌన్ కు బదిలీ చేయటంతో ఖమ్మం టూ టౌన్ లో ఉన్న నాగరాజు ను నేలకొండపల్లి ఎస్సై గా బదిలీ చేశారు.ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ను వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సై నాగరాజు సీపీ ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## తుపాకులకే డీసీసీబి చైర్మన్ పదవి ఇవ్వాలి

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :–**



సహకార బ్యాంక్ (డీసీసీబి) జిల్లా చైర్మన్ పదవిని బీసీ మరియు రజక సామాజిక వర్గానికి చెందిన తుపాకుల ఎల్లగొండ స్వామి (ఏడుకొండలు)కే ఇవ్వాలని, క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగిన కలిగిన నాయకుడు అని జనాభాలో 60 శాతంగా ఉన్న బీసీలకు కాంగ్రెస్ పాలకవర్గంలో ప్రాధాన్యం ఇవ్వాలని ముదిగొండ మండల ప్రజలు నాయకులు కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు మన తుపాకుల అని ఇటువంటి వారికే ఎక్కువ ప్రధాన్యత ఇవ్వాలని డీసీసీబి చైర్మన్ కి పూర్తి అర్హత కలిగిన వ్యక్తి తుపాకుల యలగొండ స్వామిని మండల ప్రజలు కొరతవున్నారు.ఈ నేపథ్యంలో ఎవరికీ డీసీసీబి చైర్మన్ పదవి దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతున్నది. ప్రస్తుతం యలగొండ స్వామి పేరు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఉన్నత విద్యావంతుడు, చురుకైన వ్యక్తి, ప్రజా సేవకుడు అయిన యలగొండ స్వామి కు డీసీసీబి చైర్మన్ ఇవ్వాలని, జిల్లాలోని మండల ప్రజలు కోరుకుంటున్నారు. విస్తృతంగా పర్యటిస్తూ, ప్రజలతో మమేకం అవుతూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న యలగొండ స్వామి డీసీసీబి చైర్మన్ గా ఎన్నికైతే సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయం జిల్లాలో ఎక్కువగా వ్యక్తం అవుతున్నది.యలగొండ స్వామి లాంటి నాయకుడికి అవకాశం ఇవ్వాలని అధికార కాంగ్రెస్ పార్టీలో చాలామంది సామాన్య కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడుతున్నారు. డీసీసీబి చైర్మన్ పదవి యలగొండ స్వామి లాంటి నాయకుడికి అవకాశం ఇవ్వాలని అధికార కాంగ్రెస్ పార్టీలో చాలామంది సామాన్య కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడుతున్నారు. డీసీసీబి చైర్మన్ పదవి యలగొండ స్వామి కే ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రాజ్యసభ సభ్యురాలిగా రేణుకా చౌదరి

**ఏఐసీసీ నిర్ణయం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం**



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: ఫైర్ బ్రాండ్ నేత,కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరిని రాజ్యసభ కు ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నిక చేస్తూ ఏఐసీసీ నిర్ణయం తీసుకోవటం పట్ల పలువురు మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రేణుక చౌదరికి అవకాశం కల్పించిన తెలంగాణ తల్లి సోనియా గాంధీకి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, దీపా దాస్ మున్షి, సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తదితరులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పెర్ల ఆనంద్ ప్రసాద్, వక్కంతుల నాగార్జున, అంజన్ కుమార్ యాదవ్, పూర్ణ కంటి మైసారావు , తాళ్లూరి నరసింహారావు, శోభన్ నాయక్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## చింతకాని ఎస్సైగా ఎస్.కె నాగుల్ మీరా



చింతకాని సూర్య మేజర్ న్యూస్:– చింతకాని మండల ఎస్ఐగా ఎస్.కె నాగుల్ మీరా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించేది లేదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా అభినందనల వెల్లువ చింతకాని ఎస్ఐగా విధుల్లో చేరిన ఎస్.కె నాగుల్ మీరా మండలంలోని పలు రాజకీయ పార్టీలకు చెందిన మండల గ్రామస్థాయి నాయకులు పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భస్మ బుధవారం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఏసుక్రీస్తు పొందిన శ్రమల ప్రారంభ సూచకగా భస్మ బుధవారంను ప్రపంచ క్రైస్తవ భక్తులు అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారని రెవ"ఫాదర్ విన్సెంట్ తెలిపారు. పట్టణంలోని మౌంట్ కార్మెల్ చర్చ్ ఆవరణలో విచారణ గురువులు రెవ"ఫాదర్ విన్సెంట్ ఆధ్వర్యంలో భస్మ బుదవారంను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రార్ధనలో ఫాదర్ విన్సెంట్ ప్రసంగిస్తూ క్రీస్తు పొందిన శ్రమలకు ప్రతీకగా40 రోజులపాటు నిర్వహిస్తున్న ఈ ప్రార్ధనలలో 80 మంది విశ్వాసులు ఉపవాస దీక్ష చేపట్టడం చాలా సంతోషాన్నిచ్చిందని, వారు ఉపవాసాన్ని ఆచరించడమే కాకుండా తోటి వారికి సహాయం చేస్తూ, త్యాగనిరతి తో ఉండాలని నిత్యం ప్రార్ధనలో దేవాది దేవునికి దగ్గరగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సుపీరియర్ రెవ" ఫాదర్ కృపా చారి, సహాయక గురువులు జానేస్, కన్యకాస్త్రీలు (సిస్టర్స్) అధిక సంఖ్యలో విశ్వాసులు మరియు సంఘస్తులు పాల్గొన్నారు.

## జిల్లా వాసుకి పి.జీ.టి లో (పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్) తెలంగాణ స్టేట్ ర్యాంక్ రావడం అభినందనీయం



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్) ఫలితాల్లో ఖమ్మం కార్పొరేషన్ లో రోటరీ నగర్ కు చెందిన రాచర్ల భార్గవరామ్ రాష్ట్రస్థాయిలో 26వ ర్యాంకు సాధించి పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ ఇంగ్లీష్ పోస్టుకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాచర్ల భార్గవరామ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పీజీటీ ఇంగ్లీష్ ఉద్యోగం సాధించారు. భార్గవరామ్ ఎం.ఏ, బి.ఎడ్, పీ.జీ.సి.టి (ఈ.ఎఫ్.ల్ .యు) బి.ఎల్.ఐ.ఎస్.సి చదివారు. తల్లిదండ్రులు రాచర్ల సంగమేశ్వర రావు, రాచర్ల రాధిక. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రస్థాయిలో 26వ ర్యాంకు రావడం మాకు చాలా సంతోషంగా ఉందని మా కొడుకు చిన్నప్పటినుంచి కష్టపడిన దానికి ఫలితం దక్కిందని ఈ సందర్భంగా వాళ్లు కొని ఆడారు అదేవిధంగా స్థానికంగా ఉన్న చుట్టుపక్క ప్రజలు పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు .

# నియామకపు పత్రాలు అందుకున్న కానిస్టేబుళ్ళు

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

పోలీస్ శాఖ లోని వివిధ విభాగాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు బుధవారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఉన్నతాధికారుల నుంచి నియామకపు పత్రాలు అందుకున్నారు. ఏన్కూర్ మండలం తూతక్క లింగన్నపేట నుంచి కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన షేక్ మదర్ బి, పాశం గోపి ఉన్నతాధికారుల నుంచి నియామకపు పత్రాలు అందుకున్నారు. ఇదే మండలం నుంచి ఎంపికైన పలువురు నియామకపు పత్రాలు అందుకున్నారు.దీంతోగ్రామస్తులు వారిని అభినందించారు.



# బి.జే.పి లో కి చేరిన డాక్టర్ జీవీ అభిమానులు





ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మద్దతు దారులు ,అభిమానులు సుమారు ,నూట యాభై మంది బుదవారం బీజేపీ పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి సమక్షంలో పార్టీ లో చేరారు . ఈ కార్యక్రంలో డాక్టర్ జీవీ మాట్లాడుతూ, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ,ఒక లక్ష మంది యువత నా సమక్ష్యంలో మోడీ ని మూడో సారి ప్రధానిని చేయడమే లక్ష్యంగా, ఖమ్మం జిల్లా లో కాషాయ జెండా ఎగుర వేయడానికి సిద్ధం గా వున్నారని తెలిపారు .ఖమ్మం లో బీజేపీ ఎంపీ టికెట్ ఎవరికీ ఇచ్చిన నేను ,నా మద్దతు దారులు పార్టీ విధేయంగా పని చేస్తామని పార్టీ లో చేరిన నా అభిమానులు ఈ మూడు నెలలు పార్టీ కోసం నిర్విరామంగా పని చేయాలని తెలిపారు . మన ముందు వున్నా ఏకైక లక్ష్యం మూడో సారి మోడీ పాలన తీసుకురావడమే అని పార్టీ శ్రేణుల ఉద్దేశించి మాట్లాడారు . ఈ సందర్భంగా మూడో సారి మోడీ , ఖమ్మం లో డాక్టర్ జీవీ తో జోడిలి అనే పోస్టర్ ని ఆవిషరించారు . ఈ కార్యక్రమంలో , బీజేపీ పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి వరంగల్ మాజీ మేయర్ రాజేశ్వర్ రావు , బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ,పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ , సన్నే ఉదయ్ ప్రతాప్ , పార్లమెంట్ ప్రభారి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు దుద్దుకురి వెంకటేశ్వర్ రావు ,తాంద్ర వినోద రావు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కూసుమంచి సీఐ గా జనార్దన్ రావు బాధ్యతలు స్వీకరణ



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జనార్దన్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ సర్కిల్ లో ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రజలు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారిపై అయినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ సందర్భంగా పలువురు సిఐని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు.

## భారత్ బంద్ ను జయప్రదం చేయండి - సిపీఐ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...దేశ వ్యాపితంగా కార్మికులు, రైతులు, సామాన్య ప్రజానీకం ఎదుర్కుంటున్న అనేక సమస్యల పరిష్కారానికి, కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను నిరసిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా పెనుబల్లి మండలం లో బంద్ ను విజయవంతం చేయాలని సిపీఐ పెనుబల్లి మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కేంద్రం లో వున్న మోడీ ప్రభుత్వం దేశం లోని రైతాంగాన్ని,కార్మికులకు అన్యాయం చేసిందని,పెట్టుబడి దారులకు కొమ్ముకాసి శ్రామిక వర్గ ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని విమర్శించారు. దేశంలో అనేక ప్రభుత్వ కంపెనీలను దివాలా తీయించి కార్మికులను రోడ్డు మీద పడేశారని,అనేక కార్మిక చట్టాలను మార్చి కార్మిక వర్గ ప్రయోజనాలకు తూట్లు పొడిచారని అనేక లేబర్ కోడ్లను రద్దు చేశారని విమర్శించారు.దేశంలో రైతాంగం అనేక సమస్యలతో తల్లడిల్లుతుంటే దేవాలయాల పేరుతో ప్రజల దృష్టిని మరచి రానున్న లోక్ సభ ఎన్నికల్లో లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నారని, రైతులు దేశ నడిబొడ్డున చలి తీవ్రతను లెక్కచేయకుండా ప్రాణ త్యాగాలు చేసి ఉద్యమం నిర్వహిస్తే ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టబద్ధత చేయలేదని అన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని మలుపుతిప్పే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదని కానీ స్వామినాథన్ కు మాత్రం భారతరత్న ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. అదేవిధంగా సామాన్యులు నిత్యావసర వస్తువుల పెరిగి పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి గ్యాస్ ధరలు పెరిగి కనీస జీవనాన్ని సాగించడంలో విఫలమవుతున్నారని ఈ నేపథ్యంలో భారత దేశ వ్యాప్తంగా అనేక కార్మిక సంఘాలు పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి దేశవ్యాప్తంగా 16వ తేదీన గ్రామీణ స్థాయి భారత్ బంద్ కు సహకరించాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతి రావు, బీరెల్లి లాజర్, కాటినేని శ్రీనివాసరావు,

## దాన ధర్మాలకు నిలయం తపస్కాల ఉపవాస ప్రార్ధనలు

**- రెవ.ఫా. సురేష్**

**- తపస్ కాల ఉపవాస ప్రార్థనలు యేసుతో వాసం చేయుటయే పాప విమోచనం**

**- పుణ్యక్షేత్రంగా కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి- రెవరెండ్ ఫాదర్ సురేష్**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి (14) :**







దాన ధర్మాలు ఉపవాస ప్రార్థనలు తపస్ కాలంలో ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, మనం ధర్మం చేస్తున్నప్పుడు కుడి చేతితో ఇచ్చేది ఎడమ చేతికి తెలియకుండా, నీవు ఉపవాసం చేస్తున్నప్పుడు తలకు నూనె ధరించి ఎదుటి వారికి ఉపవాసము ఉంటున్నాము . అన్న విషయం ఎదుటివారికి తెలియకుండా దాన ధర్మాలు భక్తిశ్రద్ధలతో తపస్కాల ఆరాధన ప్రాంతంలో పాల్గొనాలని విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ సురేష్ అన్నారు . బుధవారం పట్టణంలోని పునీత చిన్నతేరెజమ్మ దేవాలయం లో విభూది స్వీకరించిన క్రైస్తవులు బుధవారంతో ఉపవాస దీక్షలు ప్రారంభమై , మార్చి 30 వ, తారీకు వరకు పవిత్ర శుక్రవారం 40 రోజులపాటు ఉపవాస దీక్షలో ఉంటూ ప్రార్ధన చేస్తూ, యేసుతో వాసం చేసే గొప్ప భాగ్యం కలుగుతుందని, ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు జరిగే ప్రార్థనలో పాల్గొని దేవుని యొక్క స్వస్థతలు, ఆశీర్వాదాలు, అనారోగ్యంతో ఉన్నవారు, ఉద్యోగం కొరకు వేచి చూస్తున్న నిరుద్యోగులు, విద్యార్థులు, సంతానం లేనివారు, గత కొంతకాలంగా శోధనలతో నలిగిపోతున్న కుటుంబాలు, ఉపవాస దీక్షలో అత్యధికంగా పాల్గొంటున్నారని ,ఆ దేవుని యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని, ఉపవాస దీక్షలు చేపడుతున్న వారు ప్రార్థనలో పాల్గొంటున్న క్రైస్తవులు సహా ఎదుటి వారితో ప్రేమగా మాట్లాడడమే తప్ప ఈర్ష భావాలతో ద్వేష భావాలతో లేకుండా సోదర భావంతో మెలగాలని ,దానధర్మాలతో పాటు వాక్య పరిచర్యలో పాల్గొనాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ సిస్టర్లు ,సంఘ పెద్దలు , మరియ దళం ,దీక్ష సోదరులు సంఘస్తులు ఉపదేశులు ,తదితరులు పాల్గొన్నారు,

## రామదాసు మందిరంలో పూజలు చేస్తున్న సుధాకర్ రెడ్డి

**సంగీత కచేరి నిర్వహిస్తున్న కళాకారులు**

**ముగిసిన భక్తరామదాసు జయం తి ఉత్సవాలు**

**ఉత్సవాల నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన సుదాకర్ రెడ్డి**





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రం లో శ్రీ భక్తరామదాసు ద్యాన మందిరంలో గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న రామదాసు జయంతి ఉత్సవాల బుధవారం తో ముగిశాయి.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు నిర్వహించిన ప్రదర్శలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగింపు రోజున బీజేపీ రాష్ట్ర నాయకులు పొంగులేటి సుదాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రామదాసు కాంస్య విగ్రహం వద్ద హజలు చేపట్టారు. అనంతరం మందిరం లో జరుగుతున్న బభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..... రామడాను జయం తి ఉత్సవాల పట్ల పాలకులు, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం జిల్లా అధికారులు కూడ ఉత్సవాలకు రాలేదని మండిపడ్డారు.ఇటు పాలకులు కూడ కన్నెత్తి చూడకపోవటం దారణం బన్నారు.మందిరం లో ఇంకా బభివృద్ధి పనులు చేయాల్సి ఉందని అన్నారు. రామదాసు ను బవమానిం చేలా ఉత్సవాలు చేపట్టారని ఖగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రం నుంచి ప్రసాద్ పడకం ద్వారా నిధులు తీసుకొచ్చేలాకృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజెపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్,షర్ఫీదీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆ ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

**సేవాలాల్ జయంతి సందర్భంగా బంజారా ఉద్యోగస్తులకు సెలవు..**

**సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి...**

**లైవ్ జిల్లా ఇన్చార్జి బాలు నాయక్**



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 14)తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఎస్టీ (లంబాడ) ఆ కమ్యూనిటీ ప్రభుత్వ ఉద్యోగులకు నేడు ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేసింది.ఈ సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక "లైవ్"ఖమ్మం జిల్లా ఇన్చార్జి బాలు నాయక్ మాట్లాడుతూ.. 1739 సంవత్సరం ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా సేవాఘాడ్ లో సేవాలాల్ జన్మించారని బంజారాల విశ్వాసం అని అన్నారు.తన బోధనలు, కీర్తనలతో లంబాడీలు ఎంతో గౌరవించబడ్డారని పలువురు బంజారా మేధావులు తెలియపరుస్తూ ఉంటారని తెలిపారు.అదేవిధంగా లంబాడీ ల అణిచివేతకు వ్యతిరేకంగా వారి హక్కుల కోసం 18వ శతాబ్దంలో జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన సేవలాల్ మహారాజ్ ను తమ ఆరాధ్య దైవంగా బంజారా లు కొలుస్తూ ఉంటారని తెలియపరుస్తూ.నేడు సేవాలాల్ జయంతిని ప్రతి తండాలలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు పార్థివ దేహం పాడే మోసిన భట్టి.



ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఆయుష్ శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్.మల్లు వెంకటేశ్వర్లు కు అంత్యక్రియలు నిర్వహించారు తమ సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు జిల్లా కలెక్టర్ గౌతం ఎమ్మెల్యే రామదాసు నాయక్ రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా స్వగ్రామంలో డాక్టర్ మల్లు పార్థివ దేహంతో అంతిమయాత్ర నిర్వహించారు . అంతిమయాత్రలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లు రవి పాడే మోశారు అనంతరం గ్రామ సమీపంలోని మామిడి తోటలో మల్లు ఘాట్ నందు అంత్యక్రియలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ మాజీ ఎంపీలు రాజయ్య పోరిక బలరాం నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ వి.పి గౌతం పలువురు రాజకీయ ప్రముఖులు అధికారులు పాల్గొన్నారు.

## అరికట్టేందుకు కృషి చేద్దాం

**సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం**

**ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ చౌహాన్, ఐఎంఏ అధ్యక్షుడు కె.నారాయణరావు**

**నగరంలో సంకల్ప ఆధ్వర్యంలో తలసీమియా వ్యాదిపై అవగాహన ర్యాలీ**



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): సమాజంలో ప్రమాదకరంగా మారుతున్న జన్యుపరమైన వ్యాది తలసేమియాను అరికట్టేందుకు కృషి చేద్దామని, ప్రజల్లో ఈ వ్యాదిపై అవగాహన కల్పించాలని ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ చౌహాన్, ఐఎంఏ అధ్యక్షుడు, డాక్టర్ కంభంపాటి నారాయణరావులు అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పెవిలియన్ మైదానం నుండి మయూరిసెంటర్, వైరా రోడ్డు, జడ్పీసెంటర్ మీదుగా జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి(మెడికల్ కళాశాల) వరకు తలసీమియా వ్యాదిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ చౌహన్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కంభంపాటి నారాయణరావులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జిల్లాలో తలసీమియా చిన్నారుల కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సంస్థతో పాటు దాతలు అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. తలసేమియా వ్యాదిని నివారించేందుకు వైద్యరంగంలో వస్తున్న సాంకేతికను వినియోగించుకొని కొత్తగా వ్యాదిగ్రస్త పిల్లలు జన్మించకుండా చూసుకోవాలన్నారు. ముందుగా వ్యాదిపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని అన్నారు. తలసీమియా చిన్నారులకు అవసరమైన రక్తం దానం చేసేందుకు పోలీస్‌శా ముందుంటందన్నారు. తలసీమియా రహిత సమాజం కోసం వారు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలన్నారు. వైద్యులు తలసేమియా చిన్నారులకు అండగా నిలుస్తున్నారన్నారు. ఆసుపత్రి సూపరింటెడెంట్ కిరణ్ మాట్లాడుతూ చిన్నారుల కోసం రక్తం దానం చేస్తున్న దాతలను ఆయన అభినందించారు. చిన్నారులకు, సంస్థకు అండగా ఉండి వ్యాది పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. తలసీమియా అవగాహన ర్యాలీలో చిన్నారులు, వారి తల్లిదండ్రులు, ఎంజిల్స్ కళాశాల, పులిపాటి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొని తలసీమియా రహిత సమాజం నిర్మించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్ ఆర్ఐ ఎం.సురేష్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రావూరి మాదవరావు, డీఎం శ్రీనివాస్, వైద్యులు డి.నారాయణమూర్తి, డాక్టర్ జితేందర్, డాక్టర్ లక్ష్మీదీప, చైల్డ్‌లైన్ కోఆరిడనేటర్ శ్రీనివాస్, విఆర్ విత్ యూ ఫౌండేషన్ బాధ్యులు బోస్‌యాదవ్, అనురాధ, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవి, సభ్యులు ఉదయ్‌భాస్కర్, అనిత, వంశీకిరీటి తదితరులు పాల్గొన్నారు.

## కోనా సుబ్బారావు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన సూర్య దినపత్రిక యాజమాన్యం



**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** సూర్య తెలుగు దినపత్రిక ఎర్రుపాలెం మండలం విలేఖరి కూన రమేష్ తండ్రి రిటైర్డ్ టీచర్ కోన సుబ్బారావు మృతి పట్ల సూర్య తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్ చార్జి పసుపు లేటి సత్యనారాయణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎడిటర్ కుంచాల వెంకట్, సూర్య దినపత్రిక విలేకరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కోన సుబ్బారావు స్వగ్రామం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామం. ఈ సందర్భంగా కోనా రమేష్ కుటుంబ సభ్యులను సూర్య టీం ఓదార్చి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఖమ్మం సబ్ డివిజన్లో ఇద్దరు ఏసిపిల బదిలీ

సూర్యా ప్రతినిధి ఖమ్మం తెలంగాణ రాష్ట్రంలో బుధవారం పోలీస్ శాఖలో భారీగా 95 మంది సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ల(డి.ఎస్.పిల) బదిలీలు జరిగాయి ఇందులో భాగంగా ఖమ్మం డివిజన్ లో పనిచేస్తున్న ఇద్దరు ఏసీపీలు బదిలీ అయ్యారు ఖమ్మం టౌన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా పనిచేస్తున్న ఎస్వీ హరికృష్ణ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ హైదరాబాదుకు డిఎస్పీగా బదిలీ కాగా ఆయన స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఎస్డిపిఓగా పనిచేస్తున్న ఎస్వీ రమణమూర్తి రానున్నారు ఖమ్మం రూరల్ ఏసీబీ గా పనిచేస్తున్న జి బస్వారెడ్డి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఎసిపి గా బదిలీ కాగా ఆయన స్థానంలో మంచిర్యాల రామగుండం ఏసీపీగా పనిచేస్తున్న బి తిరుపతిరెడ్డి రానున్నారు.

## సింగరేణి మండలం కమలాపురంలో మల్లెల లింగమ్మ సంస్మరణ సభ,నివాళ్లు ఆర్పించిన ప్రముఖులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరిఫి14 )కారేపల్లి మండలం కొత్తకమలాపురంలో మాజీ సీఎం కేసీఆర్ వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఎం.వీ.రావు(మల్లెల వెంకటేశ్వర్లు) మాతృమూర్తి మల్లెల లింగమ్మ సంస్మరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరై లింగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మినారాయణ, సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీ దారావత్ పాండ్యానాయక్, డ్కెరక్టర్ బానోత్ హీరాలాల్,కాంగ్రెస్ పార్టీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,రాష్ట్ర నాయకులు రాంరెడ్డి గోపాలరెడ్డి,మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్,కోటి అప్పారావు, సురేందర్‌మనియార్,మేదరి వీరప్రతాఫ్(టోనీ) నాయకులు వడ్డే అనంతరామయ్య,మల్లెల కోటి, గుత్తా గంగయ్య,గుగులోత్ శ్రీను,బానోత్ రాంమ్మూర్తి,గుగులోత్ భీముడు, గుగులోత్ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం కు వస్తువులు అందిస్తున్న దాతలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని కోరట్లగూడెం లో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు స్థానిక అంగన్వాడీ కేంద్రం కు వస్తువులను అందించారు. అంగన్వాడీ కేంద్రం కు ఫ్యాన్,పిల్లల కుర్చీలు, పలకలు,వాటర్ క్యాన్స్ ను అందించారు. బుధవారం గ్రామస్తుల సమక్షంలో అంగన్వాడీ కేంద్రం టీచర్ బచ్చలకూరి నిర్మల కు అందించారు. ఈ కార్యక్రమంలో మంకెనపల్లి నాగేశ్వరరావు,సరికొండ పనిభూషణ్,పలపాటి వెంకటేశ్వరు,బచ్చలకూరి నాగరాజు,మార్తి కోటి, వెంకటరామయ్య, భూ చక్రవర్తి, షేక్ మహబూబ్ బాషా, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి



**సీ.ఐ.టీ.యూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు**

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సి.ఐ.టి.యూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు. బుధవారం సమ్మె,గ్రామీణ బంద్ కరపత్రాలను కార్మికులకు పంపిణీ చేసి ,ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హమాలీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, అనేక సమస్యల కొన్ని ఏండ్ల నుంచి పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, హమాలీ సంక్షేమ బోర్డును వెంటనే ఇవ్వాలని, విద్య, వైద్యం ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమలో సైదా, వలి, వెంకటేశ్వరావు , బాజీ , రాము, రమేష్, చంద్రం, నబి, నరేష్ , రాము, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల ఎంపీడీవోగా సురేందర్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 14)సింగరేణి మండల ఎంపీడీవోగా జీ.సురేందర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది స్వాగతం ఫలికారు. పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో జరిగిన బదిలీలలో భూపాలపల్లి జిల్లా రేగొండ మండల ఎంపీడీవోగా పని చేస్తున్న జీ.సురేందర్ కారేపల్లికి వచ్చారు. కారేపల్లి లో పనిచేసిన ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి బదిలీపై వెళ్లారు. కారేపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన జీ.సురేందర్ విలేకరులతో మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు అమలు చేస్తానన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో సకినాల రమేష్.



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:ఏన్కూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సకినాల రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. లోక్ సభ ఎన్నికల నైపద్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అధికారుల బదిలీలో భాగంగా స్థానికంగా మండల అధికారుల బదిలీలు జరిగాయి. ఇప్పటివరకు ఎండిఓ గా పనిచేసిన వేణుమాధవ్ మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి ఎంపీడీవో గా పని చేస్తున్న సకినాల రమేష్ బదిలీపై ఏన్కూర్ వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఎండిఓ రమేష్ తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# పాఠశాల ముఖద్వారానికి అడ్డుగా కరెంటు స్తంభం

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
మార్గమధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని స్థానికల ప్రజలు విజ్ఞప్తిచేశారు. విద్యుత్ స్తంభం పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ప్రమాదకరంగా మారింది. వియ్యం బంజర గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల మన ఊరు మనబడి పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించారు. పాఠశాల ముఖ ద్వారము వెడల్పు చేసి గేటును అమర్చారు. పాఠశాల ద్వారము మధ్యలో విద్యుత్ స్తంభము ఉండడంతో పిల్లలకు ఇబ్బందికరంగా మారింది. 11 కెవి, 230 వాట్స్ లైన్లో కలిగిన విద్యుత్ స్తంభం స్కూలుకు వెళ్లే ప్రధాన మార్గము అడ్డుగా ఉండడంతో పిల్లలు ఆడుకుంటున్న సమయంలో, స్కూల్ కి వెళ్లే క్రమంలో వచ్చే క్రమంలో ఆదమరిస్తే ఢీకొనే ప్రమాదం లేకపోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మార్గమధ్యంలో



ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి స్వేచ్ఛగా పిల్లలు పాఠశాలకి వెళ్లే చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖను స్థానిక ప్రజలు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మధిర టౌన్ ఎస్ ఐ గా సంధ్య




మధిర :సూర్య (మేజర్ న్యూస్) మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా సంధ్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవవచ్చునని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం,అక్రమ మాధ్యం తదితరవాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏసీపీకి ఐ.జే.యూ సత్కారం..



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
సత్తుపల్లి ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన అనిశెట్టి రఘును ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుకు సహకరించమని ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు ఎస్.కే ఖాదర్ బాబా, జిల్లా నాయకులు బివి రామారావు, తడికమళ్ళ దేవా,ఫ్రంట్ మీడియా డివిజన్ అధ్యక్షుడు నిమ్మగడ్డ శ్రీకాంత్, చక్రవర్తి త్రిమూర్తులు, సుఖ భోగి రాము, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కల్వకొలను సతీష్, ఎస్.కె మునీర్, బి.రామకృష్ణ, కందుల గురవయ్య,తల్లాడ రాంబాబు,కొత్తపల్లి సుధాకర్,వేము చందు,జక్కుల అరుణ ప్రశాంత్,కృష్ణ,ఎస్ కే పజిల్ తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య



ఖమ్మం (సూర్య బ్యూరో):నూతన కలెక్టరేట్ సముదాయంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ను కలెక్టర్ ఛాంబర్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య మర్యాదపూర్వకంగా కలిశారు

## జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా సంక్షేమశాఖ అధికారి రాం గోపాల్ రెడ్డి

ఖమ్మం (సూర్య బ్యూరో):నూతన కలెక్టరేట్ సముదాయంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ను కలెక్టర్ ఛాంబర్లో జిల్లా సంక్షేమశాఖ అధికారి రాం గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నమోదుకు మార్చి 14 వరకు గడువు

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం,(సూర్య, బ్యూరో):** వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఓటరు జాబితాలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు మార్చి 14 వరకు గడువు ఉందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు వచ్చేందుకు మాత్రమే ఫిబ్రవరి 6 వరకు గడవని, ఫిబ్రవరి 24న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని, తుది ఓటరు జాబితా కోసం నూతన ఓటర్ల నమోదు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, మార్చి 14 వరకు నూతన ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అర్హులైన గ్రాడ్యుయేట్లు తమ దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 1, 2023 ప్రమాణ తేదీగా ఓటరు జాబితా తయారు చేస్తున్నామని, నిబంధనల ప్రకారం మూడు సంవత్సరాల కంటే ముందు అనగా, నవంబర్ 1, 2020 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్లంతా ఫారం -18 ద్వారా తమ ఓటు హక్కు దరఖాస్తును మార్చి 14 లోపు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓటరు దరఖాస్తు సమర్పించే సమయంలో ఫారం-18 తో పాటు డిగ్రీ, డిప్లమా, గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులు గెజిటెడ్ అధికారులతో ధృవీకరించి దరఖాస్తు నమోదు చేయాలని, బల్క్ దరఖాస్తులు పోస్టు ద్వారా గాని ఒక వ్యక్తి గాని సమర్పిస్తే వాటిని ఆమోదించడం జరగదని, వివిధ సంస్థలు వాటిలో పని చేసే అర్హులైన స్టాఫ్ దరఖాస్తులు ఒకేసారి సమర్పించవచ్చని, ఒక కుటుంబానికి చెందిన దరఖాస్తుల సైతం ఒకరు సమర్పించవచ్చని తెలిపారు. ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ స్థానానికి ఓటరు నమోదు గడువు మార్చి 14 వరకు ఉన్నందున అర్హులైన ఓటర్లందరూ సంబంధిత డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకొని తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## నేటి నుండి క్రైస్తవులకు ఉపవాస దీక్షలు ప్రారంభం



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్** ఫిబ్రవరి 14 ఖమ్మం నగరం క్రైస్తవులకు ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి భస్మ బుధవారం విభూది బుధవారం నుండి గుడ్ ఫ్రైడే వరకు ఉపవాస దీక్షలు కొనసాగుతాయి క్రైస్తవులకు అతి పవిత్రమైన ఉపవాస దీక్షలు 40 రోజులు కొనసాగుతాయి

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి



**ఖమ్మం సూర్య ప్రతినిధి** బుధవారం 30వ డివిజన్ లో గల బాదె జ్యోతి ఆధ్వర్యంలో సత్య మార్గం ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం బొమ్మ ఉదయ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా సాదు రమేష్ రెడ్డి , తల్లాడ రమేష్ విచ్చేసి ప్రారంభించారు.. ఈ యొక్క కార్యక్రమానికి కల్వకుంట్ల గోపాల్ ,బోడేపూడి రాజా, పోలురి రమేష్ ,బుర్లే లక్ష్మి నారాయణ , చట్టు మంగ , వాసం శెట్టి భరత్ , అర్వపల్లి శివ ,లింగం పల్లి సైదులు ,యమ్మని మహేష్ , దమళ్ళ సూర్య ,30వ డివిజన్ నాయకులు పాల్గొన్నారు

## మాధారంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం...






**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరిఫి14 ) దేశ రైతాంగానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతాంగం ఛలో డిల్లీ కార్యక్రమంపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్ల తో కాల్పులు చేయడానికి నిరసిస్తూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో బుధవారం మాదారంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబమ్మను దహనం చేశారు.దేశ రక్షణకు ఉపయోగించే వందలాది కంపెనీ బలగాలను దించి రైతులపై బలప్రయోగాని ఉపయోగింది ఢల్లీని అష్టదిగ్బంధనం చేయడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు ఎన్వీ.రాకేష్,గుగులోతు తేజ విమర్శించారు. ఈకార్యక్రమంలో నాయకులు రావుల నాగేశ్వరరావు, పులకాని సత్తిరెడ్డి,కోయల శ్రీను, వేములపల్లి వీరన్న, ఈసం సుక్కయ్య, కోయల వెంకన్న,రామదాస్‌నాయక్, ప్రభాకర్,ఉపేందర్ పాల్గొన్నారు.

## భూక్యా రాములు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసిన నాచేపల్లి మాజీ సొసైటీ చైర్మన్ ముత్తినేని వీరయ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందిన భూక్యా రాములు(మిల్లు రాములు) పార్థివ దేహానికి పూలమాల పూలు వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నాచేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ ముత్తినేని వీరయ్య.ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆ కుటుంబ ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకి 5,000 వేలు ఆర్థిక సహాయం అందించారు.పరామర్శించిన వారిలో నాచేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు రేగళ్ల రవి,వార్డు మెంబర్ సభ్యులు ధరావత్ ప్రేమ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాపిత కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో మిత్రపక్షాల కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కె ఎం ) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం బైక్ ర్యాలీ ఈ సమావేశం నీకి అధ్యక్ష వర్గంగా, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఐ వెంకన్న, తెలంగాణ రైతు సంఘం తోటకూరి రాజు ఏఐటియు ఖమ్మం జిల్లా కార్యదర్శి గుండె పొంగు మల్లేష్ అధ్యక్షు వర్గం వహించగా కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను, వైఫల్యాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు ఐక్యంగా కార్మికుల పారిశ్రామిక సమ్మె ,గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహిస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు పాల్గొనాలని రైతు కూలిసంఘం జిల్లా అధ్యక్షులు బజ్జూరు వెంకటరామిరెడ్డి తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్ ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రే పాకుల శివలింగం పిలుపునిచ్చారు. మండల,కేంద్రంలో పారిశ్రామిక సమ్మె బిగ్రామీణ భారత్ బంద్ పోస్టర్ లను అవిస్కరించారు. ఈ సందర్భంగా కార్మిక రైతు సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ధ్వంసం చేస్తూ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని, ప్రైవేటీకరణ విధానాలను మరింతగా పెంపొందించిందని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీ ఉన్న భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని దానితో ఉద్యోగ, ఉపాది అవకాశాలు లేక నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కంపెనీల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుందన్నారు. 8గంటల పనిని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ కార్పొరేట్లకు కార్మిక శ్రమను దోచిపెడుతున్నారని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తూ, కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి మోడీ ప్రభుత్వం స్వస్తి పలికిందని అన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్,గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పేదరికం, ఆకలి, నిరుద్యోగం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మతతత్వ విధానాలను, సనాతన ధర్మ సూత్రాలను అమలు చేస్తుందని,దళితులు,ముస్లిం,మైనార్టీల పై,ప్రజాస్వామిక వాదులపై దాడులు జరిగాయని, ఇతర మతస్థుల మనోభావాలను దెబ్బతీస్తుందని, రాజ్యాంగానికి లౌకిక విలువలకు తిలో దాకలిస్తూ స్వార్థపూరిత ప్రయత్నాలను కొనసాగిస్తుందని అన్నారు. రైతులు ఢిల్లీలో సంవత్సరం కాలం పాటు ఉద్యమం కొనసాగిస్తే మూడు రైతు చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదని అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం ఏర్పాటు చేయకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. కార్పొరేట్లకు ఊడిగం చేయడానికి ప్రయత్నిస్తుందని దీనికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు మండల నాయకత్వం గోపి రవి కాంపాటి మధు దాట్ల వీరస్వామి పోకల వెంకన్న రైతు కూలి సంఘం మండల అధ్యక్షులు చెరుకుపల్లి వీరయ్య బుర్ర సైదులు తెలంగాణ వ్యవసాయ రైతు సంఘ నాయకులు మల్లెల సనమంతరావు ఎడవెల్లి రమణారెడ్డి మూడు గన్యానాయక్, బివోసి నాయకులు పాఠశాల శేషయ్య కొమ్ము రోశయ్యప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ పులిపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఈనెల16న జరిగే సార్వత్రిక సమ్మె - భారత గ్రామీణ బంధును జయప్రదం చేయాలని



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరిఫి 14)బ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె - గ్రామీణ బందును జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర కరపత్ర ప్రచారం నిర్వహించారు.స్థానిక హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో కారేపల్లి షాపులు ఆటో అద్దాలు దగ్గరకు వెళ్లి కరపత్ర ప్రచారం నిర్వహించిన సందర్భంగా హమాలి యూనియన్ సిఐటియు మేస్త్రి కారేపల్లి శ్రీరాములు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలను సమగ్రంగా అమలు చేయాలని44చట్టాలను రద్దు చేశారని నాలుగు కోడ్ బిల్లులుగా తెచ్చారని వాటిని మార్చి44 చట్టాలను పునరుద్ధరించాలని విమర్శించారు రైతులకు గుదిబండలకు మారిన నల్ల చట్టాలను రద్దు చేసినట్టే చేసి వాటిని అమలు చేస్తున్నారని రైతులకు గిట్టుబాటు ధర చట్టం తెస్తానని చెప్పి ఇంతవరకు తెలేదని, వ్యవసాయ కార్మికులకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టం యొక్క బడ్జెట్ కేటాయింపులను సంవత్సరం సంవత్సరానికి తగ్గిస్తున్నారని వెంటనే నిధులు పెంచి వంద రోజులు పని 200 రోజులుగా మార్చి కనీస కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మికులకు కనీస వేతనాన్ని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి సమగ్రమైన చట్టాలు తీసుకొని రావాలని శ్రీరాములు డిమాండ్ చేశారు.ఈ ప్రచారంలో అమాలి యూనియన్ కార్యదర్శి సారయ్య రాజు రాయుడు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యసభకు రేణుకా ఎంపిక పట్ల హర్షం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 14)రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున రాజ్యసభకు మాజీ కేంద్ర రేణుకాచౌదరి ఎంపిక పట్ల కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.కారేపల్లిలో జరిగిన సమావేశంలో టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,ఎస్టీ సెల్ నాయకులు దారావత్ భద్రునాయక్, నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారంలోకి తేవటంతో రేణుకాచౌదరి చేసిన కృషిని గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం రాజ్యసభకు ఎంపిక చేశారన్నారు. రేణుకాచౌదరికి శుభాకాంక్షలు తెలిపారు.

# పునఃర్జన్మ హెల్మెట్ తోనే






**ఎం.వి. ఐ సంఘం వెంకట పుల్లయ్య**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :**ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు , ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరిస్తే, ప్రమాదాలు జరిగే సమయంలో హెల్మెట్ రక్షణగా మారి వ పునర్జన్మనిస్తుందని సత్తుపల్లి ఎం.వీ.ఐ వెంకట పుల్లయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని రవాణా యూనిట్ కార్యాలయంలో నూతన డ్రైవింగ్ లైసెన్సులు, రెన్యువల్స్ , వాహన రిజిస్ట్రేషన్లు కొరకు కార్యాలయానికి వచ్చిన వారికి, ఆటో డ్రైవర్ లకు నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటించడం ద్వారా ప్రమాదరహిత దేశంగా అవుతుందన్నారు. ప్రతి వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు కుటుంబ సమస్యల్ని, ఆర్థిక సమస్యల ఆలోచనలని దరిచేరానీయకుండా ఏకాగ్రతతో,ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చన్నారు. ప్రమాదాలు నివారించడం మన చేతుల్లోనే ఉందన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం మత్తు, నిద్ర మత్తుతో పాటు , అతి వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమన్నారు. దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహన ప్రమాదాలే అత్య అధికంగా ఉన్నాయన్నారు.ప్రమాద రహిత దేశంగా చూడాలన్నదే తన లక్ష్యమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడంతోపాటు ఇతరుల ప్రాణాలు కాపాడుతామన్నారు. పోలీసు శాఖ, రవాణా శాఖ వారు తనిఖీలు చేసినప్పుడు హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనదారులకు అపరాధ రుసుము వసూలు చేస్తారనే ఆలోచనతో కాకుండా, మనమీద ఆధారపడ్డ కుటుంబాలను గుర్తించుకొని హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం శ్రేయస్కరమన్నారు . నాసిరకం హెల్మెట్లను కాకుండా, నాణ్యమైన హెల్మెట్లను ఉపయోగించినప్పుడే ప్రమాదాల నుంచి రక్షించబడతామన్నారు. మనం వాడే సెల్ ఫోన్ కి స్క్రీన్ గార్డు, రక్షణ గార్డు వేసి ఎలాగైతే రక్షించుకుంటామో, కొద్ది పాటి విలువచేసే సెల్ ఫోన్ కి అంతటి రక్షణ కల్పించినప్పుడు ఎంతో విలువైన ప్రాణాలను రక్షించుకోవడానికి, మన మీద ఆధారపడ్డ కుటుంబాలను అనాథలు కాకుండా ఉండే అందుకు హెల్మెట్ ధరించి ప్రయాణించా లని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించటం వలన ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు, వాటిని ధరించి ప్రయాణించు సందర్భాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకున్న పలు సంఘటనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ ప్రముఖులు కరాటే సంఘం జల్లా కార్యదర్శి పిచ్చయ్య విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శరీరకంగా, మానసికంగా ఆరోగ్యంతో ఫిట్నెస్ కలిగి ఉండి వాహనాలు నడపడం వల్ల కూడా రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చునని తెలియ జేశారు. ప్రత్యేక ఆహ్వానితునిగా రోడ్డు రవాణ శాఖ ఏ డి సి వెంకటయ్య పాల్గొని..యం వి ఐ వెంకట పుల్లయ్య ప్రతి రోజూ వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ధరఖాస్తు దారులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన తరగతులు నిర్వహిస్తు%శీ%టారని చాలా మంది ప్రేరణ పొంది వెంటనే స్పందించి,రోడ్డు ప్రమాదాలలో వారి వ్యక్తి గత, కుటుంబ సభ్యుల అనుభవాలను తెలియజేస్తుండటం, ఇక నుండి తప్పకుండా ఆచరిస్తామని..తెలియ జేయడం చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వెంకట పుల్లయ్య సేవలను కొనియాడుతూ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కానిస్టేబుల్ రమేష్, ప్రసాద్, కృష్ణా రావు, తదితర సిబ్బంది, లారీ,యజమానులు, ఆటో డ్రైవర్లు, ధరఖాస్తు దారులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్‌లో వేడుకగా వసంత పంచమి











**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలు సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు సరస్వతి పూజలో పాల్గొన్నారు. వేద పండితులు ప్రత్యేకంగా అమ్మవారికి సాంప్రదాయ సిద్ధంగా వేదమంత్రోచ్చారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో నివేదన సమర్పించిన అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని జరిపారు. పాఠశాల విద్యార్థులందరూ సరస్వతీ మాతకు మొక్కులు చెల్లించి తమకు విద్యాబుద్ధులతో అగ్ర భాగాన నిలిచేలా దీవెనలు ఇవ్వాలని ప్రార్థించారు. విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య , పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు పుస్తకాలు, పెన్నులను అందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వసంతకాలగమనంలో వసంత పంచమికి ప్రత్యేక స్థానం ఉన్నదని ఈ పుణ్య తిథి రోజున విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం, సరస్వతీ పూజలు నిర్వహించడం తదితర దైవకార్యాలు శుభాలను కలుగజేస్తాయని తెలిపారు. విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాలు తెలియజేయడం కోసం పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వసంత పంచమి పర్వదినం అక్షరాభ్యాసం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

వసంత పంచమి పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొని కరుణగిరి జ్ఞాన సరస్వతి టెంపుల్ లో అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో వేద పండితులు హాజరై జ్ఞాన సరస్వతి దేవి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించి వసంత పంచమి విశిష్టతను వివరించగా తల్లిదండ్రులు తమ చిన్నారులకు వేద పండితులచే అక్షరాభ్యాసం చేయించారు వసంత పంచమి నాడు చదువుల తల్లి సరస్వతి దేవి జయంతి అవడంతో సరస్వతి దేవి పుట్టినరోజు జరుపుకునే ఈ రోజును విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడానికి మంచి రోజుగా తల్లితండ్రులు భావిస్తుంటారు సరస్వతి దేవి అమ్మవారి దగ్గర అక్షరాభ్యాసం చేయించడం వల్ల పిల్లలు జ్ఞానవంతులవుతారని ఉన్నత విద్యావంతులవుతారని తల్లిదండ్రులు భావిస్తారు

# విస్తృతంగా తపాలాసేవలు..





**ఖమ్మం పులిపాటి నగర్ 2లో తపాలా పోస్ట్ బాక్స్ సేవలు ప్రారంభం..**

**డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో సేవలపట్ల పలువురి హర్షం...**

**పోస్ట్ బాక్స్ సేవలను ప్రారంభించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలాశాఖ సూపరింటెండెంట్ రవికుమార్...**

ఖమ్మం సూర్య ప్రతినిధి : తపాలాశాఖ సేవలు విస్తృతమయ్యాయని, తపాలాశాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ రవికుమార్ అన్నారు.. బిబుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని గొల్లగూడ రోడ్డులోని మమత మెడికల్ కాలేజీ సమీపంలోగల పులిపాటి నగర్2 లో డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో తపాల శాఖ నూతన పోస్ట్ బాక్స్ సేవలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. గత 30 సంవత్సరాల క్రితం గూగుల్, ఈ-మెయిల్ మరియు కంప్యూటర్ యుగం ఉండేది కాదని, ఆ రోజుల్లో పోస్ట్ కార్డు ఉత్తరాలు, ఎంప్లాయిమెంట్ కార్డు కవర్లతో ప్రారంభమైన తపాలాశాఖ నేడు బ్యాంకింగ్ రంగంలో మరియు సేవింగ్స్ లో కూడా బ్యాంకింగ్ సెక్టార్ కు తీసిపోనీ విధంగా సేవలందిస్తూ వినియోదారుల మన్ననలు పొందుతూ...వస్తున్న విషయం విదితమేనన్నారు.. ఈప్రాంత వాసులకు పోస్టల్ సేవలు విస్తృత పరిచేందుకు సామాజిక సేవకులు, పౌర సమితి అధ్యక్షులు, మహాత్మా గాంధీ ఫౌండేషన్ చైర్మన్, డాక్టర్ పులిపాటి ప్రసాద్.. ఆధ్వర్యంలో...నూతన పోస్ట్ బాక్స్ సేవలు ప్రారంభించడ%శీ% హర్షనీయమని ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలశాఖ సూపరింటెండెంట్ రవికుమార్ అన్నారు.. ఈసందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు.. అనంతరం డాక్టర్ పులిపాటి ప్రసాద్ మాట్లాడుతూ... తపాలాశాఖ సేవలను విస్తృత పరిచేందుకు మాప్రాంతంలో పులిపాటి నగర్ 2లో ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తపాలశాఖ సూపరింటెండెంట్ రవికుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. తొలుత తపాలశాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ రవికుమార్ కు స్వాగతం పలికి, శాలువాతో ఘన%శీ%గా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈకార్యక్రమంలోలివాసిరెడ్డి నాగేశ్వరరావు, గుమ్మడివల్లి శ్రీనివాస్, గోల్ల రాధాకృష్ణమూర్తి, సిద్దంశెట్టి శ్రీకాంత్, కోదుమూరి భద్రయ్య, మాసేటి వర ప్రసాద్ రావు, వెల్లంపల్లి వెంకటసుబ్బయ్య, వైఎన్.రామకృష్ణమూర్తి, వంశీ, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, పెనుగొండ సూర్యప్రకాష్ రావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు...



# వసంత పంచమి పర్వదినం అక్షరాభ్యాసం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

వసంత పంచమి పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొని కరుణగిరి జ్ఞాన సరస్వతి టెంపుల్ లో అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో వేద పండితులు హాజరై జ్ఞాన సరస్వతి దేవి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించి వసంత పంచమి విశిష్టతను వివరించగా తల్లిదండ్రులు తమ చిన్నారులకు వేద పండితులచే అక్షరాభ్యాసం చేయించారు వసంత పంచమి నాడు చదువుల తల్లి సరస్వతి దేవి జయంతి అవడంతో సరస్వతి దేవి పుట్టినరోజు జరుపుకునే ఈ రోజును విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడానికి మంచి రోజుగా తల్లితండ్రులు భావిస్తుంటారు సరస్వతి దేవి అమ్మవారి దగ్గర అక్షరాభ్యాసం చేయించడం వల్ల పిల్లలు జ్ఞానవంతులవుతారని ఉన్నత విద్యావంతులవుతారని తల్లిదండ్రులు భావిస్తారు



## వైరా ఎమ్మెల్యేమాలోత్ రాందాస్ నాయక్ ని కలిసిన మున్సిపాలిటీ కమిషనర్ సీ.హెచ్ వేణు



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** వైరా మున్సిపాలిటీ కొత్త కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన సీ. హెచ్ వేణు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన వైరా మున్సిపాలిటీ కమిషనర్ సీ. హెచ్ వేణు ఈ కార్యక్రమంలో వైరా నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ రాము పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకుంటాం

**బి జే.పి ఖమ్మం పార్లమెంటరీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో, భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , మాజీ వరంగల్ మేయర్ మాజీ శాసనసభ్యులు రాజేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,బి.జే.పిఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో బి.జే.పి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్ లో పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 17 పార్లమెంటులలో కూడా వసంత పంచమి సందర్భంగా ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా ఖమ్మంలో కూడా ఈ కార్యాలయాన్ని ప్రారంభించామని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని భారతీయ జనతా పార్టీ తప్పకుండా కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఖమ్మం పార్లమెంటు నుండి అయోధ్య బాల రాముని దర్శనం కొరకు ప్రత్యేక ట్రైన్ రైల్వే శాఖ ఏర్పాటు చేయటం సంతోషకరమైన విషయమని, ఈనెల 20వ తేదీ నుండి ఖమ్మం పార్లమెంటు పరిధిలో బస్సు యాత్రలు నిర్వహించబోతున్నట్లుగా సుధాకర్ రెడ్డి తెలిపారు



**- డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో భారీ చేరికలు**

డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు నిర్వహించడం జరిగింది, వీరికి పొంగులేటి సుధాకర్ రెడ్డి , కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి , బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , రాష్ట్ర నాయకులు సన్నే ఉదయ ప్రతాప్ , రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు తదితరులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీకాంత్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు, మందా సరస్వతి, జిల్లా అధికార ప్రతినిధి కళ్లెం విజయ రెడ్డి, వెంకటనారాయణ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డ అరుణ , మహిళా మోర్చా నాయకురాలు కొలిపాక శ్రీదేవి, అర్బన్ పట్టణ అధ్యక్షులు కుమలి శ్రీనివాస్, మహిళా నాయకులు ఫణి కుమారి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం 3 టౌన్ సీఐ దోమల రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాటేటి కిరణ్

**ఖమ్మం సూర్య ప్రతినిధి :**ఖమ్మం నగరంలో మూడవ పట్టణ నూతన సీఐ గా భాద్యతలను స్వీకరించిన దోమల రమేష్ ను బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ ప్రధానకార్యదర్శి , త్రీటౌన్ అధ్యక్షులు మాటేటి కిరణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు .



# ఇల్లందులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్). బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మిక కర్షక రైతు వ్యతిరేక చర్యలను నిరసిస్తూ ఇల్లందులో బుధవారం ప్రజా సంఘాల, అఖిల పక్షం ఆధ్వర్యంలో బుగ్గవాగు సమీపంలో భగత్ సింగ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జరిగిన సభకు ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సారంగపాణి అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఎ నభి, సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం పట్టణ కార్యదర్శి బానోతు రాంసింగ్, ప్రజాపందా రైతు సంఘం జిల్లా నాయకులు బుర్ర వెంకన్నలు మాట్లాడుతూ అన్నదాతలు ఢిల్లీ చలో కార్యక్రమం చేపట్టగ ఈ కార్యక్రమాన్ని మతోన్మాద బిజెపి ప్రభుత్వం అడ్డుకున్నదని పంజాబ్,హర్యానా నుంచి వస్తున్న రైతులను బ్యారిగేట్లు అడ్డుపెట్టి, దేశ రాజధానిలోకి అడుగుపెట్టకుండా పోలీసు బలగాలను ప్రయోగించిందని, నీటి ఫిరంగులు, భాష్పావాయు గోళాలు ఉపయోగించి యుద్ధ వాతావరణం సృష్టించిందని విమర్శించారు. వందలాదిమంది రైతులను అరెస్టులు చేసిందనిఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ ఈ చర్యలు వ్యతిరేకిస్తూ ఇల్లందు అఖిలపక్షల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, తోడేటి నాగేశ్వరరావు, దేవరకొండ శంకర్, తాళ్లూరి కృష్ణ, రేస్ బోస్, బియని కాంతారావు, బి.వెంకట నారాయణ, ఆలేటి కిరణ్, మన్యంమోహన్ రావు, జి.సదయ్య, టి.లాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన అశోక్..



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల బదిలీలైన ఎంపీడీవోలు ఖమ్మం జిల్లా నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీపై వచ్చి చుంచుపల్లి మండలానికి బుధవారం అశోక్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపీఓ గుంటి సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది, ఈజిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు, అందరు కూడా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాట్లాడుతూ మనమందరం సుమన్మయంతో అన్ని పనులు పూర్తిచేసి మండలానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## 16 న జరిగే భారత్ బంద్‌కు విద్యార్థి సంఘాల మద్దతు.




ఇల్లందు, టౌన్ సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు స్థానిక ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, గౌడ్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు సాంబ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అభిమన్యు, పిడిఎస్యు డివిజన్ నాయకులు నరేందర్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16న జరిగే భారత గ్రామీణ బంద్ సమ్మెను విజయవంతం చేసేందుకు తమ విద్యార్థి సంఘాలు ఐక్యంగా మద్దతు ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రైతుల హక్కులను, కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు యాజమాన్యాల కు కట్టబెడుతున్న మోడీ నిరంకుశత్వాన్ని వ్యతిరేకిస్తూ విద్యావ్యవస్థలో కాషాయకరణను, ప్రైవేటీకరణను, కార్పొరేట్ కరుణను వ్యతిరేకిస్తూ 16 నిర్వహించే బందులో విద్యార్థి సంఘాలు పూర్తి మద్దతు తెలుపుతున్నాయని ,16న జరగబోయే బందులో పూర్తిస్థాయిలో విద్యాసంస్థలు బంద్ నిర్వహించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరుణ్, సాయి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన బి.రవీంద్రరెడ్డి ...



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) మండల అభివృద్ధి అధికారిగా బి.రవీంద్రరెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఖమ్మం రూరల్ మండలం నుండి బదిలీపై దమ్మపేట వచ్చిన బి.రవీంద్రరెడ్డి ఎంపీడీవోగా బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా పనిచేసిన ఆర్ సిహెచ్ నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లికి బదిలీ అయ్యారు.

## కార్యకర్తల సేవలు మరువలేనివి

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – కష్టకాలంలో పార్టీ కోసం సేవలందించిన కార్యకర్తల సేవలు మరువలేనివి అని టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు తోలెం సాంబయ్య, ఇల్లెందుల అప్పారావు, నియోజకవర్గ సమన్వయకర్త ఇల్లందుల నర్సింహులు అన్నారు. బుధవారం సాయినపల్లి పంచాయతీ పరిధిలోని నాడు భీమునిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త సనప నగేష్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగేష్ గత తొమ్మిదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడన్నారు. పార్టీ ఏ కార్యక్రమాలకు పిలుపునిచ్చినా పాల్గొనే వాడన్నారు. ఆయన అకాలమరణం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో తోలెం బుచ్చయ్య, పోలు కనకయ్య, వాగబోయిన రాములు, ఆవుల శ్రీను, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన పలువురు అధికారులు











టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా బదిలీల ప్రక్రియలో భాగంగా టేకులపల్లి మండలంలో పోలీస్ అధికారులను, మండల ప్రభుత్వ కార్యాలయాల అధికారులను బదిలీ చేయడంతో, నూతన అధికారులు పదవి బాధ్యతలు చేపట్టి విధుల్లో బుధవారం చేరారు. టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇల్లందు పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన షేక్ సైదారవూఫ్ టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. అశ్వరావుపేటలో పనిచేసిన పి.శ్రీకాంత్ బోడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో తహసిల్దార్‌గా పనిచేసిన ఎన్.నాగభవాని టేకులపల్లి మండల తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.రవీందర్రావు బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలు తమ కార్యాలయంలో ఏ పని ఉన్న స్వయంగా వచ్చి కలవచ్చునని తెలిపారు.

## పినపాక తహసీల్దార్ గా సూర్య నారాయణ

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – పినపాక మండల తహసీల్దార్ గా సూర్య నారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల భాగంగా ఆయన పినపాక కు బదిలీ పై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామని తెలియజేశారు. భూ సమస్యలు ఉంటే నేరుగా తనను కలవాలని మధ్య దళారులను సంప్రదించవద్దని తెలియజేశారు. నూతన తాసిల్దార్ ను కార్యాలయం సిబ్బంది కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం





ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బుధవారం శ్రీ సరస్వతి మాత పుట్టినరోజు అయిన వసంత పంచమి రోజు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంజా జగన్ ఆధ్వర్యంలో సురేష్ శర్మచే శ్రీసరస్వతి అమ్మవారి పూజా క్రతువు నిర్వహించారు. అనంతరం 3 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు తల్లిదండ్రుల సమక్షంలో మొత్తం 165 మంది పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు కుంజా జగన్ మాట్లాడుతూ ఈ విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులలో గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి, ధారణ శక్తి కలుగును. అని తెలియజేశారు .అనంతరం బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో అర్చన చేయించిన కుంకుమ, అమ్మవారి ఫోటో చిన్నారులకు అందజేసారు. ఈ సందర్భంగా శ్రీమతి మేకల అనుసూర్య మనవరాలు అక్షరాభ్యాసం సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు, తల్లిదండ్రులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి ఎంపీటీసీ శనగపాటి మెహర్ మణి, పాఠశాల ప్రబంధకారిణి కార్యదర్శి తాండ్ర ప్రభాకర్‌రావు, కోశాధికారి గాదె తిరుపతిరెడ్డి, మండల అగ్రికల్చరల్ కోఆర్డినేటర్ శనగపాటి సీతారాములు, మేకల అనసూయ పాఠశాల ఉపాధ్యాయులు సుభాషిని, ప్రియ, రశ్మిత, వెంకట్, అక్షరాభ్యాసం చేయించిన పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బంద్ ను విజయవంతం చేయండి

## – బంద్ విజవయంతకై ట్రాక్టర్లతో భారీ ప్రదర్శన



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ ఈనెల 16వ తారీఖున తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్తి సత్యం పిలుపునిచ్చారు. బంద్ విజయవంతంకై మండల పరిధిలోని ముత్తాపురం, సజ్జలబోడు, నడిమిగూడెం, తూరుబాక, మోదుగుల గూడెం, ఎస్సీ కాలనీ, పెద్దతోగు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ముత్తాపురం గ్రామపంచాయతీ కేంద్రంలో ట్రాక్టర్లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో రైతులు,కార్మికులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని దాన్ని కప్పిపుచ్చుకోవడానికి రకరకాల వేషాలు మోడీ వేస్తున్నాడన్నాడు. గతంలో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేశారన్నారు. రైతులకు మద్దతు ధరల చట్టం అమలుకు పూనుకోలేదని, రైతులపై పెట్టినఅక్రమ కేసులు ఎత్తివేయలేదన్నారు. స్వామినాథన్ కమిషన్ చెప్పిన ప్రకారం 50 శాతం కలిపి మద్దతు ధర చట్టం చేయాలన్నారు. ఎరువులపై సబ్సిడీలను తగ్గిస్తే ధరలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. రైతు మరింత అప్పుల్లో కూరుకుపోతారన్నారు. అలాగే నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. 2022 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కమిటీ కార్యదర్శి పూనెం నర్సయ్య, మోకాళ్ల సత్యనారాయణ, పివైఎల్ మండల అ్యక్షుడు తాటి రమేష్, నరసింహారావు, గోగ్గల శ్రీను, ముక్తి ముత్తయ్య, మోకాళ్ల పోతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ,డిప్యూటీ సీఎం ఫోటోలను ఏర్పాటు చేయాలి



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయవలసిందిగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ దృష్ట పాలన అంతమై 2 నెలలు గడచి కాంగ్రెస్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటికి ఇంతవరకు ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్య మంత్రి, ఉప ముఖ్యంత్రి చిత్ర పటాలు పెట్టకపోవడం విచారకరమని ఇంకా కొంత మంది అధికారులు బిఆర్ఎస్ ఫోబియాలో ఉండటం దురదృష్టకరమన్నారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలను పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు ఇచ్చి కార్యాలయంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మిగిలిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఐత గంగాధర్, కొమర్రాజు విజయ్, బద్ది కిషోర్, భట్టు మురళి, ఆవుల మధు, జోషి, యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చు మధు, ఓలపల్లి రాంబాబు, బిఎన్‌చారి, బాబు, సాంబయ్య, మైనారిటీ నాయకులు గౌస్, రవూఫ్,సందీప్, ఆనంద్, జయరాజ్, ఇమ్మన్యూల్, మోహన్, హుస్సేన్, అరిగే గోపి, మహిళా కాంగ్రెస్ నాయకులు లక్ష్మిరెడ్డి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పొంగులేటి సోదరుడి వివాహ పత్రికను అందజేసిన ఆవునురి గణేష్.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి పెండ్లి రిసెప్షన్ ఆహ్వాన పత్రికను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆశీస్సులతో ఆదేశాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పి ఎస్ ఆర్ యువసేన జిల్లా అధ్యక్షులు ఆవునూరి గణేష్ బుధవారం స్థానిక పుర ప్రముఖులైన ఇల్లందు సింగరేణి జిఎం జాన్ ఆనంద్, ఇల్లందు తాసిల్దార్ కోట రవికుమార్, ఇల్లందు ప్రముఖ రావుస్ హాస్పిటల్ డాక్టర్ కల్పన రవి కుమార్ లకు, ఇల్లందు పట్టణ సీఐ టి.కరుణాకర్ లను కలిసి వివాహ పత్రికను అందించారు. రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడి కుమారుడి పెళ్లికి హాజరు కావాలని తమరిని స్వయంగా కోరడం జరిగిందని గణేష్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ ముఖ్య నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పి ఎస్ ఆర్ యువసేన నాయకులు అవునూరి గణేష్ పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి, లింగంపల్లి శ్రీనివాస్, ఎస్ సి నాయకులు యువజనకాంగ్రెస్ నాయకులు కొండూరి రాజీవ్ గాంధీ, మండల నాయకులు పొడుగు రాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజశేఖర్, అశోక్ కుమార్, కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.




# నూతన ఎంపీడీవోగా ఆర్.రమాదేవి బాధ్యతలు స్వీకరణ



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిషత్ అభివృద్ధి అధికారిగారిగా ఆర్.రమాదేవి బుదవారం పదవిబాధ్యతలు స్వీకరించారు. రమాదేవి ఖమ్మం జిల్లా కూసుమంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తూ రాబోవు ఎన్నికల నేపద్యంలో ప్రభుత్వ ఉత్తర్వులు మేరకూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ రమాదేవి మాట్లాడుతూ మండల అభివృద్ధికీ కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలోమండల పంచాయతీ అధికారి బత్తిన శ్రీనివాసరావు, మండల పరిషత్ సిబ్బంది వెంకటేశ్వరరావు, ఈజిఎస్ ఏపీవో రఘునాథ్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రవీణ్, అన్వేష్, రమేష్, జీవన్, విజయ్ కుమారి, సతీష్, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఎంపీడీవోగా దన్‌సింగ్

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – రానున్న పార్లమెంటరీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు ఇల్లందు ఎంపీడీవో గా పనిచేసిన డి బాలరాజు నెల్లికుదురు మండల పరిషత్తు మహబూబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. కాగా ఇల్లందు స్థానంలో మహబూబాద్ జిల్లా మరిపెడ బంగ్లాలో ఎంపీడీవోగా పనిచేసిన కే.ధన్ సింగ్ మంగళవారం ఇల్లందు ఎంపీడీవోగా బాధ్యతను స్వీకరించి విధులలో చేరారు. ఈ సందర్భంగా గురువారం ఎంపీడీవో కార్యాలయం ముఖ్య సిబ్బంది, యు డి సి పార్వతి, ఎం సి ఆర్ డి ఓ చిరంజీవి, కార్యాలయ సిబ్బంది, ఇల్లందు మండలగ్రామ కార్యదర్శులు బాధ్యతలు స్వీకరించిన ఇల్లందు ఎంపీడీవో కే.ధన్సింగ్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# బ్రిలియంట్ విద్యాసంస్థలలో ఘనంగా అక్షరాభ్యాసాలు



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – సారపాకలోని బ్రిలియంట్ విద్యాసంస్థల్లో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ దంపతులు సరస్వతీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహం వద్ద 30 మంది దంపతులు తమ చిన్నారులకు బీఎన్ఆర్ దంపతులచే అక్షరాభాస్యాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కి భారీ షాక్

## - ఉప ముఖ్యమంత్రి భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు





కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - రాష్ట్ర ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన 20 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం వైరాలోని భట్టి నివాసం వద్ద వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరి బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ ఇచ్చారు. ఈ నెల 19వ తేదీన కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి మున్సిపల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో 20 మంది కౌన్సిలర్లు పార్టీ మారడం ఒక చర్చనీయంశంగా మారింది. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లకు ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ముఖ్యంగా చైర్‌పర్సన్ సీటు కోసం పోటీ పడుతున్న 36వ వార్డు కౌన్సిలర్ భీమా శ్రీవల్లి, ఆమె భర్తతో పాటు ఇతర కౌన్సిలర్లు కూడా కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య వారోత్సవాల్లో పాల్గొన్న ఎంపిపి జల్లిపల్లి

**అశ్వారావుపేట రూరల్, మేజర్‌న్యూస్**



మండల పరిధిలోని పేరాయిగూడెం గ్రామ పంచాయతీలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల్లో బాగంగా యువతకు వాలీబాల్ పోటీలను నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. అదే విధంగా యువతకు మారకద్రవ్య నిర్మూలన పై అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రత్యేక అధికారులుగా నియమింపబడ్డ వారూ గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారని, వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. అలాగే యువత మారక ద్రవ్యాల వలన వాళ్ళ జీవితాలను పాడు చేసుకుంటున్నారని వాటి వలన జరిగే అనర్థాలను తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని, మారక దవ్యల వల్ల యువత ఆరోగ్యం క్షీణించడమే కాకుండ విచక్షణను కోల్పోయి సంగ విద్రోహ చర్యలకు పాల్పడతారనీ కావున మారక ద్రవ్యాలకు దూరంగా ఉండడమే కాకుండా ఎక్కడైనా మారక ద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నాయని మీకు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీరామమూర్తి, చిప్పనపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు

**- ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన పిఆర్‌టియు**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - బంజారా ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 285 వ జయంతి సందర్భంగా పిఆర్‌టియు జిల్లా శాఖ, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి మేరకు బంజారా కమ్యూనిటీకి చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 15 న ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటించినందుకుగాను ప్రభుత్వానికి పిఆర్‌టియు ఇల్లందు మండల అధ్యక్షులు ధారావత్, రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 16 జరిగే సమ్మె జయప్రదంకై ప్రదర్శన

**- ఐఎఫ్‌టుయు నాయకులు.**




ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు సిఎస్పిలో కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పోలారం సెంటర్లో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, నాగేశ్వరరావు,కొక్కు సారంగపాణి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందని, మతోన్మాదంతో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో రైతులపై ప్రభుత్వం జరిపిన దాడిని ఖండించారు.ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు జటంగి వెంకన్న, మోరె వెంకటేశ్వర్లు, పందిర్లపల్లి శ్రీను, బాలు విజయ్, రాజేష్, అశోక్ నజీర్, చారి, కోటి, రవి, వీరన్న, శ్రీను వినయ్, ప్రశాంత్, భద్రం, ప్రసాద్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన సంఘం పోరాట ఫలితమే బంజారా ఉద్యోగస్తులకు సెలవు



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - సేవాలాల్ సేన సంఘం యొక్క పోరాట ఫలితమే బంజారా ఉద్యోగస్తులకు సెలవు అని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ బుధవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నాడు బంజారా ఉద్యోగస్తులకు సెలవు ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సేవాలాల్ సేన సైనికుల దేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నాడు సెలవు ప్రకటించాలని దాని నిర్వహణకు అయ్యే ఖర్చును భరించాలని గత ప్రభుత్వాల నుండి పోరాడుతూ వస్తుందని తెలిపారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు ఎన్నో పోరాటాలు చేస్తూ వస్తున్నామని ఈ విజయం ముమ్మాటికి సేవాలాల్ సేన విజయ మేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరి నాయక్, భద్రునాయక్, రాందాస్‌నాయక్, బాబునాయక్, వెంకటేష్‌నాయక్, కృష్ణానాయక్, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్, ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ





బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - మండల కేంద్రమైన బూర్గంపాడులో అధికారులు నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టారు. తహశీల్దార్ ఇక్కడ పనిచేసిన తిరుమలాచారి కలెక్టరేట్లో సూపర్డెంట్‌గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో ముజాహిద్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఆయన దమ్మపేట తహశీల్దార్‌గా పనిచేస్తూ ఇక్కడకు వచ్చారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా ఇక్కడ పనిచేసిన నంబూరి వివేక్ రామ్ మహబూబాద్ దంతెలబోరుకు బదిలీ కాగా ఆయన స్థానంలో నేలకొండపల్లి ఎంపీడీవోగా పనిచేస్తున్న జమలారెడ్డి ఇక్కడకు వచ్చి నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది నూతన తహశీల్దార్, ఎంపీడీవోలకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## పేట ఎస్ఐగా విధుల్లో చేరిన ఎస్ శ్రీను

**అశ్వారావుపేట టౌన్, మేజర్‌న్యూస్**

అశ్వారావుపేట ఎస్ఐగా ఎస్ శ్రీను బుధవారం విధుల్లో చేరారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారులు చేపట్టిన సాధారణ బదిలీల్లో బాగంగా ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీకాంత్ బదిలీ కాగా ఆయన స్థానంలో మణుగూరు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ శ్రీనును అశ్వారావుపేట ఎస్ఐగా నియామకం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టడం జరిగింది.



# ఆధార్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలి

**– డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ఆధార్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరింపచేయాలని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని యానంబైల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) ను బుధవారం కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ మండలంలో ఎక్కువగా మారుమూల గిరిజన ప్రాంతాలున్నాయని, అక్కడి వారంతా సుమారు 20 కిలోమీటర్లు వరకు వ్యయప్రయాసలకు ఓర్చి పాల్వంచ పట్టణానికి రావలసి వస్తుందన్నారు. సెంటర్ యానంబైల్ లో పెట్టడం వలన అందరికి సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాన్ కార్డ్, ఓటర్ కార్డ్స్ పిఎం విశ్వకర్మ శ్రీనివాసరెడ్డి, డిఎం మధుసూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్స్ బుడగం రామ్ మోహన్ రావు, యర్రంశెట్టి మధు, బుడగం మోహన్ రావు, బుడగం కిరణ్, వాసం మంగయ్య, కందుకూరి రాము, దారా చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సభలో బిఎంఎస్ కార్మికులు పాల్గొనవద్దు

**– ఏబికేఎంఎస్, బిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ సైదులు.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త గ్రామీణ బందులో ఏబికేఎంఎస్, బిఎంఎస్ కార్మికులు పాల్గొనవద్దని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాయని సైదులు, బ్రాంచ్ కార్యదర్శి లీలా కృష్ణ బుధవారం కార్మికులకు విజ్ఞప్తి చేశారు. భారతీయ మజ్దూర్ సంఘ్ 16 ఫిబ్రవరి 2024న రాజకీయంగా ఇతర సంస్థలచే నిర్వహించబడుతున్న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనవద్దని పధ అధికారులకు , కార్యవర్గ సభ్యులందరికీ ఏబీకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుధీర్ ఘుర్డే తెలపడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఇల్లందు ఏరియా లో పనిచేయుచున్న సింగరేణి కార్మికులు 16.2.24 జరుగు ఒక్కరోజు టోకెన్ సమ్మె లో పాల్గొనవద్దు అని విధులకు హాజరు కావాలని కార్మికులను కోరారు.

# కూచిపూడి కళాకారులకు ఘన సన్మానం..



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – దేశ రాజధాని ఢిల్లీలోని రాజ్ పాథ్ వద్ద జరిగిన జరిగిన గణతంత్ర వేడుకల్లో కొత్తగూడెం దుర్గా సాయి నృత్య నికేతన్ కూచిపూడి కళాకారులచే నృత్య ప్రదర్శన చేసేందుకు రెండవసారి అవకాశం రావడంతో అక్కడ ప్రదర్శన నిర్వహించి స్వరాష్టానికి తమ జిల్లాకి తిరిగి వచ్చిన కళాకారులతో రుద్రంపూర్ శ్రీ దుర్గా సాయి నృత్య నికేతన్ డాన్స్ స్కూల్ రుద్రంపూర్ నందు బుధవారం డాక్టర్ సీతా ప్రసాద్ వారి శిష్య బృందానికి శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందించి ఘనంగా సన్మానించారు అనంతరం సీతా ప్రసాద్ మాట్లాడుతూ గత ఏడాది ఈ ఏడాది రెండవసారి ఢిల్లీలో గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు నృత్య కళాకారులకు అవకాశం రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సాధనతో నృత్యం నేర్చుకొని ప్రతి ఒక్కరు ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ డ్యాన్స్ స్కూల్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ టెంపుల్‌లో అన్నదాన కార్యక్రమం

**– పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – శ్రీ విజయ విఘ్నేశ్వర ఆలయంలో గణేష్ భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతు అందరు కలసి ఇలా అన్న దాన కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు పల్లపోతు వాసు, సంకా శ్రీనివారావు, పల్లపోతు నవీన్, దీపక్ అగర్వాల్, బోగా నారాయణ, బోగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీలైన్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వసంతపంచమి

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – వసంత పంచమినీ పురస్కరించుకొని కూలీ లైన్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ చన మేరకు స్కూల్లో ఉన్న 10 వ చదువుతున్న 25 మంది నిరుపేద విద్యార్థులకు గాను వారికి ఒక నెలరోజులకి సాయంత్రం అల్పాహారం కొరకు కావాల్సిన రూ.8000 లను సహాయం చేయడం కాక చిన్న పిల్లలకి కాపీ రైటింగ్ బుక్స్ మరియు పెన్సిల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుబ్బ మోహన్ రావు, కోదుమూరు శ్రీనివాసరావు, పల్లపోతు వాసు, పల్లపోతు సాయిబాబా, రేపాక మనోహర్, దూపకుంట్ల అనిల్ సహాయం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్పర్సన్ రేపాక మనోహర్, క్యాబినెట్ జాయింట్ క్రెటరీ దూపకుంట్ల అనిల్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ చెక్క ఫణీంద్ర కుమార్, వాసవిక్లబ్ కొత్తగూడెం అధ్యక్షులు గుబ్బ శ్యామ్‌గోపాల్, కార్యదర్శి వళ్ళల మనిదీప్, కోశాధికారి చెడే కళ్యాణ వాసవి క్లబ్ వనిత విజయం కొత్తగూడెం అధ్యక్షులు గుబ్బ భార్గవి, కార్యదర్శి భవిరిశెట్టి శైలజ, కోశాధికారి గడ్డల సుజాత, తదితరులు పాల్గొన్నారు.




# కోయగూడెం ఓసిపి మేనేజర్‌ను కలిసిన ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ నజీర్



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్‌న్యూస్) – ఇల్లందు ఏరియా కొయగుడెం ఓసిపి మేనేజర్ సౌరభ్ సుమన్ ఇల్లందు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బుధవారం పలు సమస్యల అంశాలపై మాట్లాడడం జరిగిందని ఆయన తెలిపారు. పలు సమస్యలు విన్న ఆయన సానుకూలంగా స్పందించినట్టు నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి యండి.నజీర్ అహ్మద్తో పాటు సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, ఫిట్ సహాయ కార్యదర్శి షేక్ సర్వర్, జనరల్ షిఫ్ట్ ఇంచార్జి కామ్రేడ్ సామల శ్రీనివాస్, వేంగళ రవి, ఎస్.ఐలయ్య, తదితరులు ఉన్నారు.

# ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం..



దమ్మపేట. సూర్య (మేజర్‌న్యూస్) – రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భాష్ప వాయువును ప్రయోగించి అతి కిరాతకంగా లాఠీలతో రైతులను చితకబాదిన నేపథ్యంలో అఖిల భారత రైతు కూలీ సంఘం బుధవారం నిరసన తెలియజేస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ రైతులపై లాఠీచార్జి చేయటం అమానుషమని ఖండించారు. నరేంద్ర మోడీ రైతుల పాలిట కార్మికుల పాలిట అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మోడీ అనుసరిస్తున్న నియంత నిరంకుశ వైఖరికి నిరసనగా ఈ నెల 16 వ తేదీన సంయుక్త కిసాన్ మోర్చా రైతు కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్‌బందులో కార్మికులు కర్షకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బందును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి ఆదినారాయణ, బొంతు కుమార్,కేసరి వెంకటేష్,తాటి బాలాజీ, మీడియం భద్రం, కొమరం రాధా, సోడెం శివరామరాజు,అజయ్ తదితరులు పాల్గొన్నారు..

# మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహ శంకుస్థాపనలో ఎమ్మెల్యే జారే

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాదులో శంకుస్థాపన నిర్వహించిన నేపథ్యంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె కొబ్బరికాయ కొట్టి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీపై ఉన్న అభిమానాన్ని చాటుకొని ఘనంగా నివాళులర్పించారు.



# రాజకీయ ప్రేరేపిత ఒక్క రోజు టోకెన్ సమ్మెను వ్యతిరేకించండి

**– బిఎంఎస్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం బిఎంఎస్ భవన్ నందు కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి.కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎబికెఎంఎస్–బిఎంఎస్ జాతీయ కార్యదర్శి, జెబిసిసిఐ, సిపిఆర్ఎంఎస్–ఎన్ఈ బిఓటి సభ్యులు పి.మాధవనాయక్, ఎస్సిఎంకెఎస్– బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టిఎస్.పవన్ కుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.మాధవ నాయక్ మాట్లాడుతూ కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ నెల 16వ తేదీన ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి, ఈ సమ్మె డిమాండ్లలో సింగరేణి కార్మికులకు గాని వాళ్ళ హక్కులను కాపాడే విధంగా ఏమీ లేవు కావాలని రాజకీయ ప్రేరేపితంగా వాళ్ల సంఘాల ఉనికి కోసం, ఉనికిని కాపాడుకోవడానికి కేంద్ర ప్రభుత్వం మీద వ్యతిరేకతతో రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి చేస్తున్న సమ్మెగా బిఎంఎస్ భావిస్తుంది. కావున కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం లేదని తెలియజేసారు. ఈ సమ్మెలో పేర్కొన్న డిమాండ్లు సింగరేణి యాజమాన్యం పరిధిలో కూడా లేవని పేర్కొన్నారు. కాబట్టి ఈ సమ్మె చేస్తే కార్మికులు వేతనాలు నష్టపోవడం తప్ప లాభం లేదని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరము, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపులో సింగరేణి కొంత వెనకబడి ఉన్నది. ఈ సమయంలో, లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటునందిస్తుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాధించుటకు మన వంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని ఈ సందర్భంగా కావున కార్మికులు మరియు కాంట్రాక్ట్ కార్మికులతో సహా 16వ తేదీన జరిగే టోకెన్ సమ్మెలో పాల్గొనకుండా యధావిధిగా తమ విధులకు హాజరు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు సంగం చందర్, ఎం.మోహన్‌రావు, మూర్తి, రాజమౌళి, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పివికె 5 అండర్ గ్రౌండ్ ను సందర్శించిన ఐఎన్‌టీయుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్.



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్) – పీవీకే 5గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్‌టీయుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ అండర్ గ్రౌండ్ ను బుధవారం సందర్శించారు. పీవీకే5 గని లో మ్యాన్ రైడింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల కార్మికులు నడక భారాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై గని మేనేజర్ ని సంప్రదించగా మ్యాన్ రైడింగ్ పనులను పూర్తి చేయడానికి అవసమైన మ్యాన్ పవర్ డ్యూటీలకు రాకపోవడం వల్ల మూడు షిఫ్ట్ లలో పనులను పెట్టలేక పోచున్నామని గనిమేనేజర్ తెలపడం జరిగినది. ఈ విషయాన్నీ ఉన్నదాధికారుల దృష్టికి తీసుకురావడం జరిగినది. వారు సమస్యను అర్థం చేసుకొని పీవీకే 5గనికి ఇతర ఏరేయాల నుండి వంద మంది జనరల్ మజ్దూర్లను పంపిస్తామని ఆసక్తి గల కార్మికుల నుండి అప్లికేషన్ లను స్వీకరించడం జరిగింది. ఐఎన్‌టీయుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జన ప్రసాద్ , డైరెక్టర్లతో మాట్లాడారు. దానికనుగుణంగామ్యాన్ పవర్ ను పీవీకే 5మైన్ కు పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, తద్వారా పీవీకే 5మైన్ లో మ్యాన్ రైడింగ్ పూర్తి చేయడానికి కృషి చేస్తామని ఐఎన్‌టీయుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసి నాయకులు చిలక రాజయ్య,బోరింగ్ శంకర్,అండర్ మేనేజర్ పంకజ్ దాస్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాలు తలపెట్టిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండండి

**– విధులకు హాజరు కండి**
**– లక్ష్య సాధనలో సహకరించండి**
**సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తి**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 16వ తేదీన దేశ వ్యాప్తముగా ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తూ, ఆ సమ్మెలో లో సింగరేణి కార్మికులుకూడా పాల్గొనాలని పిలుపునిచ్చాయని ఆ సమ్మెలో పాల్గొనవద్దని సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ పత్రికా ప్రకటనలో భాగముగా కార్మికులను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అయయ్నా మాట్లాడుతూ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు అని, సింగరేణి యజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు అని, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా అని ఒక సారి ఆలోచించాలన్నారు. ఇప్పటికే వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తికూడా ఎంతో తోడ్పాటునందిస్తుందని అదే విధముగా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన ఉత్పత్తి సాదిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుంది అని అలాగే కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022–23లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి రూ.2,222.46 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించామని, ఆ లాభాల నుండి లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్ లు ఉద్యోగులకు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలుచేయడం జరుగుతున్నది తెలియజేశారు. అదే విధముగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మనం 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం అని, మిగిలిన 47 రోజులలో లక్ష్య సాధనకై ప్రతిరోజు శ్రమించాల్సి ఉంది కావున ఫిబ్రవరి 16వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరయి 2023–24 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఈ సంధర్భముగా విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ అభినందనీయం

**–ఎం వెంకటేశ్వర చారి, జిల్లా విద్యాశాఖ అధికారి**

**–ఈనెల 19,20 తేదీల్లో మండల స్థాయి, ఫిబ్రవరి 24న జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24న జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19,20న మండలస్థాయిలో విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు, విద్యార్థులలో పోటీతత్వాన్ని నెలకొల్పేందుకు, రానున్న పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు, టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూళ్లలో ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు, సుమారు 10 వేల మంది విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్ వెంకటేశ్వర చారి టాలెంట్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరించారు. డిఈఓ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, మానసికంగా దృఢంగా తయారయ్యేందుకు ఇటువంటి టాలెంట్ టెస్ట్ లు ఉపయోగపడతాయని, ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ అభినందనీయం అని అన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, టాలెంట్ టెస్ట్ జిల్లా కన్వీనర్ బుర్ర వీరభద్రం మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించే పరీక్షలో మొదటి 5 గురిని ఎంపిక చేసి జిల్లా స్థాయిలో పోటీ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి ముగ్గురికి రూ.5000,రూ 3000,రూ 1500, షీల్డ్ బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికీ కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష ఎంట్రీ ఫీజు రూ.30 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు, వివరాల కోసం 9492930835,9014304293 నెంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బయ్యా అభిమన్యు, జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, కొత్తగూడెం డివిజన్ ఉపాధ్యక్షులు రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## టోకెన్ సమ్మెలో ఉద్యోగులు , కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనవద్దు

**–కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్) – ఈనెల 16వ తారీఖున జాతీయస్థాయిలో జరుగు టోకెన్ సమ్మెలో ఉద్యోగులు , కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనద్దని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమ్మె చేయుటకు మద్దతిచ్చిన యూనియన్లు పొందుపరిచిన అంశాలలో ఏది కూడా సింగరేణి సంస్థకు సంబంధించిన అంశాలు కావన్నారు. ఇప్పుడు నడుస్తున్న ఉత్పత్తి నెలలలో సమ్మెలో పాల్గొన్నట్లయితే కంపెనీకి, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతున్నందు వలన ఉద్యోగులందరూ ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సమ్మెకు దూరంగా ఉండి వారి వారి విధులకు హాజరై సంస్థ ఉత్పత్తిలో భాగస్తులు కావాల్సిందిగా కోరారు. ఒక్కరోజు సమ్మెలో పాల్గొనడం ద్వారా కంపెనీ ఉత్పత్తికి దాదాపుగా రూ 85 కోట్లు నష్టం వాటిల్లుతుందని అలాగే రూ 18 కోట్ల కార్మికుల వేతనాలు నష్టపోవడం జరుగుతుందని తెలియజేసారు.